

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 6 సెప్టెంబర్ 2025

పేజీలు 12


## ఎస్ఆర్.పురం ఆరిమాణి గంగమ్మ ఆలయ నిర్మాణంలో

# గోల్‌మాల్



**అదనంగా మరో రూ.30లక్షలు మంజూరు**

**వైసీపీ కాంట్రాక్టర్ మింగేసినట్లు ఆరోపణలు**


**నన్ను ఆపేది ఎవరు అనే ధీమాతో వైసీపీ కాంట్రాక్టర్**

**కాంట్రాక్టర్లకు నాయకుని అండ**

**చోద్యం చూస్తున్న దేవాదాయశాఖ ఉన్నతాధికారులు**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** మనుషులంటే భయం లేని అవినీతి అక్రమార్కులకు చివరకు దైవమంటే కూడా భయం లేకుండా వారి ఆదాయం కూడా ఏ విధంగా దోచుకుని తినాలో ఆ రకంగా దోచుకు తింటున్నారు. గత ప్రభుత్వ హయాంలో వైసీపీకి చెందిన కొన్ని త్రిమింగ్లాలు గల్లీ నుండి ఢిల్లీ వరకు అవినీతికి పాల్పడడమే కాకుండా చివరకు వారి అవినీతి ఆదాయం కోసం చిన్నాచితక దేవాలయాలను కూడా వదలడం లేదు. చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురంమండలం తయ్యూరు పాయకట్టు ఆరిమాని గంగమ్మ దేవాలయ పునఃనిర్మాణంలో వైసీపీకిచెందిన ఓ కాంట్రాక్టర్ గోరంత పనికి కొండంత నిధులు స్వాహా చేసిన విషయం నేటిదినపత్రిక సూర్య పాఠకులకు తెలిసిందే. దేవాలయ పూనః నిర్మాణం కోసం కాంటాక్ట్‌ను దక్కించుకున్న ఆ దోపిడీ కాంట్రాక్టర్ ఆలయ నిర్మాణంలో కేవలం 10 నుండి 30% వరకు పనులను చేసి దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి విడుదల చేసిన ఆలయ నిర్మాణానికి సంబంధించిన ఒక కోటి 90లక్షల నిధులలో ఆదిలోనే రూ.80లక్షలను తీసుకున్నట్లు తెలుస్తుంది. రూ.80లక్షలకు తగ్గ పనులు అక్కడ కనిపించక లేకపోయినా సంబంధిత శాఖ అధికారు ఏమాత్రం ఆకాంట్రాక్టర్‌ను పట్టించుకోకపోవడంతో పాటు అతనికి అదనంగా మరో రూ.30లక్షలను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది కేవలం రూ.20లక్షలు కూడా వర్తించని పనులు చేసి ఇప్పటికే పనికి

మిగతా 2లో



## కొత్త బోధన పద్ధతులను అవలంభించాలి : కలెక్టర్

**ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన తత్వవేత్త సర్వేపల్లి**

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**సమాజాన్ని జాగృతిలో ఉపాధ్యాయులే కీలకం**

**నగిరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ రెడ్డి**

**జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కొత్తబోధన పద్ధతులను అవలంబిస్తూ ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ చూపుతూ వారిని భావి భారతపౌరులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. కచ్చపి ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకల శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, శాప్ చైర్మన్ రవి నాయుడు, యాదవ్‌కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, గ్రీన్‌అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, డిప్యూటీ మేయర్‌లు ముద్ర నారాయణ, ఆర్సి మునికృష్ణ, జిల్లా విద్యా శాఖ అధికారి కెవిన్ కుమార్, అడిషనల్ కో ఆర్డినేటర్ సమగ్ర శిక్ష గౌరీ శంకర్ రావుతో కలిసి కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ముఖ్య అధితిగా పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. రాష్ట్ర, దేశ ప్రగతిలోనూ ఉపాధ్యాయుల సహకారం ఎంతో ఉందనానరు. ప్రతి ఒక్క విద్యార్థిని కూడా ఉపాధ్యాయులు వృత్తిపరంగా కాకుండా విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ ఉన్నప్పుడు వారి మధ్య బంధం మరింత పెరిగి వారి సమస్యలను చెప్పుకుంటారన్నారు. విద్యార్థులకు చదువు పట్ల నమ్మకం పెరిగి వాళ్ళ ప్రవర్తనలో కూడా మార్పు




మిగతా 2లో

## తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్ఠ

8 లో



## చెరువుల్లో.. అక్రమ నిర్మాణాలు..!

**మమ్మల్ని ప్రశ్నించే నాథుడు ఎవరు?**

**వైసీపీ బకాసురున్ని మించిన నేటి బకాసురులు!**



5 లో

పుంగునూరు నియోజకవర్గ పరిధిలో గత ప్రభుత్వంలో భూబకాసురులు ఏర్పడి నియోజకవర్గ పరిధిలో గల డికెటితోపాటు ఇతరుల ఆధీనంలో ఉన్న పోరంబోకు భూములనే కాకుండా ప్రభుత్వ సంస్థలకు చెందిన ప్రభుత్వ భూములను సైతం దర్జాగా దోచుకుతున్నారు. అంతే కాకుండా నియోజకవర్గానికి కాకుండా పెద్దాయనగా పేరొందిన ఓ ప్రజాప్రతినిధి అండదండలతో వారు ఆడిందే ఆటలు అంతా ఇంతా కావు. అధికారం పోయిన నేటికీ వారు కొంతమంది కూటమినాయకులతో జత కలిసి వాటాలు వేసుకుంటూ మరి నేటికీ ఆ దందాల కొనసాగిస్తున్నారని నియోజకవర్గ పరిధిలో చక్కర్లు కొడుతున్నాయి.

## భారతీయ రైల్వే అక్టోబర్ 7 నుంచి 16 భవ్య గుజరాత్ యాత్ర

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో భారతీయ రైల్వే శాఖలో భాగమైన ఐఆర్సిటిసి తొలిసారిగా 10 రైళ్లు సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 7నుంచి 10 రోజులు ప్రత్యేక పర్యాటక రైలు ద్వారా భవ్య గుజరాత్ యాత్రను నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. తిరుపతి రైల్వే స్టేషన్‌లోని ఐఆర్సిటిసి కార్యాలయంలో జరిగిన సమావేశంలో స్టేషన్ డైరెక్టర్ కూప్పాల




సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏరియా మేనేజర్ కె. వేణుగోపాల్ మాట్లాడారు. ఈ యాత్రలో గరిష్టంగా 639 మంది యాత్రికులు పాల్గొనవచ్చని చెప్పారు. ద్వారక, నాగేశ్వర్ ఆలయం, సోమనాథ్ ఆలయం, అహ్మదాబాద్, సూర్యదేవాలయం, సబర్మతి ఆశ్రమం, సబర్మతి నది తీరం, యునెస్కో వారసత్వ స్థలం రాణికి వావ్, అలాగే ప్రపంచ ప్రఖ్యాత స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వంటి పుణ్యక్షేత్రాలు, చారిత్రకక్షేత్రాలను దర్శించే అవకాశం యాత్రికులకు కలుగుతుంది. ఈ రైలు రేణిగుంట నుండి గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, ఖమ్మం, కాజీపేట, సికింద్రాబాద్, నిజాముద్దీన్, హుజూర్ సాహెబ్ నాందేడ్, పూణే మార్గంలో ప్రయాణించి తిరిగి అదేమార్గం ద్వారా రేణిగుంట చేరుతుంది. ప్రయాణికులకు ఉదయం టీ, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్, వెజిటేరియన్ భోజనం, వాటర్ బాటిల్ వంటి సౌకర్యాలతో పాటు ప్రతి యాత్రికుడికి ప్రయాణ బీమా సదుపాయం కల్పించబడుతుంది. స్లీపర్ క్లాస్ టిక్కెట్ ధర 18,400, 3 టైర్ ఏసీ టిక్కెట్ ధర 30,200, 2 ఏసీ టిక్కెట్ ధర 39,900గా నిర్ణయించారు. టికెట్ బుకింగ్ కోసం సంప్రదించవలసిన వారు కె.పవన్‌కుమార్ 9281495853, బి.యేసయ్య 8287932313 ఈ కార్యక్రమంలో భాస్కర్ బాబు వీర్రాన్న కోదండం శంఖరరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది - ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** భవిష్యత్ తరాల కోసం సమాజ నిర్ధేశకులు ఉపాధ్యాయులు అని




గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం గూడూరులో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్‌లో అపుస్మా ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు.అందులో భాగంగా డిఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా పాఠశాల మొదటి రోజునే తల్లికి వందనం కింద నగదు జమ చేయడం జరిగిందన్నారు. మోడల్ ప్రైమరీస్కూళ్ళలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాలను నియమించినట్లు తెలిపారు. పలువురు ఉపాధ్యాయులను ఎంఎల్ఏ సన్మానించారు. ఈ కార్యక్రమంలో అపుస్మా బాధ్యులు శ్రీకాంత్ రెడ్డి, జివిఎస్ పవన్‌కుమార్, దశరధరామిరెడ్డి, డిప్యూటీ డిఇఓ సనత్ కుమార్, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో టీడీపీని బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యం

### చిత్తూరు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు దామా లీలావతి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని చిత్తూరు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు దామా లీలావతి తెలిపారు. గురువారం రాత్రి చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన సమావేశంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నియోజకవర్గ మహిళా కమిటీ పదవులను ప్రకటించారు. లీలావతిని చిత్తూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా ఎంపిక చేసినట్లు ప్రకటించారు. తాజా నియామకంపై దామా లీలావతి మీడియాతో మాట్లాడుతూ తాను టీడీపీ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి



పనిచేశానని అందులో భాగంగానే తనకు అత్యంత క్రియాశీలకమైన నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాధ్యతలు ఇచ్చారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందేలా కృషి చేస్తానన్నారు. తనకు నియోజక వర్గం మహిళా అధ్యక్షురాలుగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్, నారా భువనేశ్వరి జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళలకు తెలుగు దేశం పార్టీలో అధిక ప్రాధాన్యత ఇస్తున్న కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు



**బుచ్చినాయుడుకండ్రిగ, మేజర్‌న్యూస్:** మండలంలోని విద్యాశాఖాధికారులకు, మండల ప్రజలందరికీ వైకాపామండల అధ్యక్షులు మణి నాయుడు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయులు మన సమాజానికి దారి చూపించే మార్గదర్శకులని, ఒక చిన్నారిని జ్ఞానవంతుడిగా, క్రమశిక్షణ గల పౌరుడిగా తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయుల చేతుల్లో ఉంటుందన్నారు. మహానుభావులు చెప్పినట్లుగా, విద్య వల్లే ఇల్లు ఎదుగుతుంది, గ్రామం వెలుగుతుంది, దేశంఅభివృద్ధి చెందుతుందన్నారు. మండలంలోని ఉపాధ్యాయులు చూపిన నిబద్ధత, కృషి అభినందనీయమైనది. ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, ప్రతి ఉపాధ్యాయునికి నా హృదయపూర్వక వందనాలు. మీ సేవలే రేపటి తరాల భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తాయన్నారు.

## ఎస్ఆర్.పురం ఆరిమాణి గంగమ్మ ఆలయ నిర్మాణంలో గోల్‌మాల్

(మొదటిపేజీ తరువాయి)

మించిన లక్షల రూపాయలను తీసుకున్న కాంట్రాక్టర్ మరో 30 లక్షల కోసం వైసీపీకి చెందిన బడా నేత ద్వారా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాడని తెలియవస్తోంది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నియోజకవర్గంలో ఉన్న ఎస్ఆర్.పురం మండలం గతంలో వైసిపి పార్టీకి బీసీ వర్గానికి ఓ నేత అధికారం పోవడంతో తెలుగుదేశం పార్టీలో చేరి చక్రం తిప్పుతూ ఉండడంతో ఈ కాంట్రాక్టర్ ఆ నేతతో సంబంధాలు కొనసాగిస్తూ అతని ద్వారా ప్రస్తుతం అదనంగా ఆలయ నిర్మాణానికి విడుదల చేసిన 30 లక్షలు కూడా స్వాహ చేయడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాడు అని తెలుస్తోంది. ఆది నుండి పార్టీకే కష్టపడి పార్టీలో ఉంటూ జైలుకు కూడా వెళ్లిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూడా ఈ కాంట్రాక్టర్ గురించి విమర్శిస్తున్న వైసీపీ నుండి వచ్చిన ఓ చిన్నాచితక నేత మాటనే సమర్థిస్తూ అతడికే నియోజకవర్గ మొత్తం ఓ ప్రజా ప్రతినిధి అప్పగించినట్లు విమర్శలు పుకార్లు వినిపిస్తోంది. ఇక ఆ నేత అండదండలతో ఈ వైసీపీకి చెందిన కాంట్రాక్టర్ నియోజక వర్గంలో ఎక్కడ అభివృద్ధి పనులకు సంబంధించిన నిర్మాణాలు చేపట్టిన దానిని దక్కించుకుంటూ అందులో వచ్చే అక్రమ ఆదాయంలో చిన్నాచితక నేత నుండి అతనికి సహకరిస్తున్న ఓ ప్రజా ప్రతినిధి వరకు వాటాను అందిస్తున్నాడని కూడా తెలుస్తోంది. ఇవన్నీ గ్రహించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు అవినీతి కంటి ముందున కనిపించిన అది గత ప్రభుత్వంలో చేసిందని తెలిసిన చర్యలు తీసుకోవాలన్న భయపడి వెనుకంజ వేస్తున్నారని మరో ఆరోపణ వినిపిస్తోంది. అలాగే అదే శాఖలో కొంతమంది అవినీతి అధికారుల అండదండలతో కూడా పద్మాపురానికి సంబంధించి నట్లు చెబుతున్న వైసీపీ కాంట్రాక్టర్ అమ్మవారి సొమ్మును ఆరగిస్తున్నట్లు తెలిసింది. దేవుని పేరు పెట్టుకొని దేవత నే మోసగిస్తున్న ఈ కాంట్రాక్టర్ను అధికారులు ప్రజాప్రతినిధులు దండించకపోయిన మహా మహిమ శక్తి గల ఆరిమాణి గంగమ్మ శిక్షించక తప్పదని భక్తులు చెబుతున్నారు. ఈ వైసీపీ కాంట్రాక్టర్ ఈ నియోజకవర్గంలో గతంలో చేసిన పనులు కూడా నాశకరంగా చేసి కోట్లరూపాయల ప్రజా సొమ్మును మింగినట్లు కూడా ఆరోపణలు గుప్పు మంటున్నాయి ఈ మహా అవినీతి కాంట్రాక్టర్ గురించి అతగాడు అతనికి సంబంధించినట్లు చెబుతున్న పద్మాపుర గ్రామంలో చేసిన మాయల గురించి నేటి దినపత్రిక సూర్య మరో సంచికలో పాఠకుల ముందు తీసుకురానున్నది. అదేవిధంగా ఈ వైసిపి అక్రమ కాంట్రాక్టర్కు దేవాలయకి సంబంధించి సహకరిస్తున్న సిబ్బంది వివరాలను కూడా తెలియజేయనున్నది.

## దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుంది : కలెక్టర్

### ఉపాధ్యాయుని వృత్తి చాలా ప్రముఖ్యమైనది

### జిల్లాలో 70 ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయ పాత్ర కీలకమని, ఉపాధ్యాయ పని వృత్తి కాదని, సమాజం రూపు రేఖలు మార్చే శక్తియని కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. అటువంటి ఉపాధ్యాయుల్ని సత్కరించుకోవడం మా బాధ్యతయని కలెక్టర్ తెలిపారు. శుక్రవారం డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా స్థానిక జడ్పీ కార్యాలయంలోని ఎన్టీఆర్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చిత్తూరు మేయర్ అముద డీఈవో వరలక్ష్మి, సర్వ శిక్ష అభియాన్ పిడి. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తరగతి గదిలో పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులు సమాజంలో గౌరవ ప్రదమైన వారని, వారిని సన్మానించు కోవడం మనందరి బాధ్యతయన్నారు. తరగతులకు ముందు, తరువాత కూడా విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచడం చాలా కష్టమన్నారు. తరగతిలో బాగా ముందున్న, వెనుకబడిన, మధ్యలో ఉన్న విద్యార్థులు ఉంటారు. వారందరినీ ఒక తాటిపైకి తీసుకొని రావటం ఎంతో శ్రమించాలన్నారు. తరగతులు చెప్పడానికి ముందుగా పాఠ్యాంశాలను అవగాహన చేసుకొని ఉపాధ్యాయులు తరగతులకు వెల్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి



ఉపాధ్యాయుడు పేద పిల్లలను దత్తత తీసుకొని వారి అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ఒక ఉపాధ్యాయుడు సంవత్సరకాలంలో దాదాపు 50 మందికి అలాగే తన సర్వీస్‌లో దాదాపు 1500 మంది ఉత్తమ విద్యార్థులను తయారు చేయగల సామర్థ్యం ఉంటుందన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ ప్రపంచంలో గొప్పవారినందరిని తీర్చిదిద్దింది ఉపాధ్యాయులేనన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే మాట్లాడుతూఉపాధ్యాయుల కోసం ఒక దినోత్సవాన్ని జరుపుకోవడం ఉపాధ్యాయులు గర్వపడవలసిన. విషయమన్నారు. ఉపాధ్యాయులు బోధనాంశాలతో పాటు నైతిక విలువలు, మన సంస్కృతీ, సంప్రదాయాల గురించి కూడా బోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజులు జిల్లా పరిషత్ సీఈఓ రవి నాయుడు, ఎస్సీ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ యుగంధర్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, జిల్లా నందు గల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొత్త బోధన పద్ధతులను అవలంబించాలి

(మొదటిపేజీ తరువాయి)

వచ్చేలా ప్రేరణ కలిగించే బాధ్యత ఉపాధ్యాయుల్లో ఉంటుందని జరుపుకుంటున్నామని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణ ఒక తత్వవేత్త ఉపాధ్యాయ వృత్తికి, రాష్ట్రపతిగా దేశానికి వన్నె తెచ్చిన నాయకుడన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి విద్యా వ్యవస్థను ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ మెగా డీఎస్సీ






తెలిపారు. వినూత్నంగా ఉపాధ్యాయులు కొత్త బోధనా పద్ధతులు అవలంబించి విద్యార్థులకు పాఠాలు చెప్పడం వలన దీర్ఘకాలిక లక్ష్యాన్ని కలిగి ఉంటారన్నారు. ప్రభుత్వం ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలు చేపడుతోందని, 50 కోట్ల బడ్జెట్ కేవలం విద్యాభివృద్ధి కోసం ఖర్చు పెడుతూ ఉందన్నారు. ప్రతి క్లాస్‌కు ఒక టీచర్ ఉండాలనేదే ప్రభుత్వం ముఖ్యఉద్దేశమని, అందుకు అనుగుణంగా మోడల్‌స్కూల్ ఫౌండేషన్‌స్కూల్ ఏర్పాటు కోసం కృషి చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయులందరూ చాలా కష్టపడి పని చేస్తున్నారని, విద్యార్థులందరికి రోల్ మోడల్‌గా ఉండాలన్నారు. పదవ తరగతి పరీక్షల్లో కూడా మంచి ఫలితాలు రావడం జరిగిందని ఇంకా మెరుగైన ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే ఆరణి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భంగా జాతీయ ఉపాద్యాయ దినోత్సవంగా ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టారన్నారు. నగిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజాన్నిజాగృతి చేయడంలో ఉపాధ్యాయులే కీలకం- భావితరాలకు దిశ,దశా నిర్దేశించేది ఉపాధ్యాయులే అన్నారు. విద్యార్థులను భావితరాలు గుర్తించే విధంగా బాగస్వామ్యులను చేయడం ఉపాధ్యాయుల భాద్యతని, దానికి తగిన విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. శాప్ చైర్మన్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా గురువులను గౌరవించుకోవడం అనేది జరుగుతోందన్నారు. సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న ఉపాధ్యా యుల కృషి ఎంతైనా ఉందని తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులును జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంవో సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనారోగ్యం బాధితురాలికి ఎల్ఓసి

**గూడూరు, మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ నందు చికిత్స కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (ఎల్ఓసి) నమోదు చేసుకున్న వేములపాలెంకు చెందిన వెందోటి పార్వతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంజూరు చేసిన రూ. 2లక్షల ఎల్ఓసిను క్యాంప్ కార్యాలయంలో కుటుంబ సభ్యులకు అందించారు.



## భక్తి శ్రద్ధలతో మీలాద్ ఉన్ నబీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మసీదులలో గురువారం రాత్రి నుండి తెల్లవారుజాము వరకూ మీలాదున్నబిను పురస్కరించు కుని ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. జామియా మసీదులో మతగురువు ఖమ్రుల్ ఇస్లాం మహమ్మద్ ప్రవక్త జీవిత విశేషాలను వివరించారు. ఇస్లాం శాంతి యుత జీవనానికి మార్గమన్నారు. ఉదయం నిర్వహించిన అన్నదాన కార్య క్రమంలో టీడీపీ మైనారిటీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎండి అబ్దుల్ రహీమ్ మాట్లాడుతూ మీలాదున్నబి మహమ్మద్‌ప్రవక్త జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్ర మంలో టీడీపీవార్డు అధ్యక్షులు ఎండి.నాజర్, అల్లిహుస్సేన్, ముర్తుజ, అహమద్ భాష, నజి ముద్దీన్, మహబూబ్‌బాషా, షాహుల్, వలిఅహ్మద్, కరీముల్లా, ముస్లింసోదరులు పాల్గొన్నారు.



## పీపుల్ ఫోరం ఆఫ్ ఇండియా జాతీయ పిఆర్ఓగా భాస్కరన్

**నగరి, మేజర్‌న్యూస్:** నగరిలో పీపుల్ ఫోరం ఆఫ్ ఇండియా( నేషనల్ భారత్ సేవక్ సమాజ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) జాతీయ పిఆర్ఓగా వీ.టి.భాస్కరన్ నియామకం పీపుల్ ఫోరం ఆఫ్ ఇండియా నేషనల్ భారత్ సేవక్ సమాజ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మనిమో లివన్ ఆదేశాల మేరకు జాతీయ జనరల్ సెక్రెటరీ డాక్టర్ మోహన్ ఆధ్వర్యంలో పిఎఫ్ఐ/ఎన్‌బిఎస్ఎస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జాతీయ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్గా నగరికి చెందిన వీ.టి. భాస్కరన్‌కి బాధ్యత పదవి నియమకం అయినందున ఐడి కార్డులు, సోషియల్ సర్వీస్‌ఇష్యూ ఆర్డర్స్ సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో లీడర్లు డి.బాబు, గోవిందస్వామి, కమలాకర్, టి.సి. కృష్ణయ్య, నాగరాజ్ పాల్గొన్నారు.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**గూడూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పాలిచెర్లవారి వారి పాళెం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరి గింది. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పి ంచారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్స వం యొక్క గొప్పతనాన్ని, విద్యార్థులు ఉపాధ్యాయుల మధ్య అనుబంధంను వక్తలు తెలియచేశారు. ఉపాధ్యాయ వృత్తి గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ముఖ్యం గా భవిష్యత్ తరాలకు బాటలు వేసేది ఉపాధ్యాయులన్నారు. ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనసూయ, ఉపాధ్యా యులు చంద్రశేఖర్, మాధవయ్య, శ్రీనివాసులు ప్రజేంద్ర, సుగుణ, లావణ్య, రవీంద్ర, సంధ్యా రాణి, మధుసూదనరావు, కామేశ్వరి, విద్యుల్లత, రమణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



## అన్నిటికిది పరమౌషధం... డాక్టర్ ప్రమీలాదేవి

**తిరుపతి కల్చరల్ మేజర్‌న్యూస్:** అన్ని రోగాలకు అన్నమాచార్య సంకీర్తనలు ఔషధంగా పనిచేస్తాయని తిరుపతిలోని ప్రభు త్వ మెటర్నరీ హాస్పిటల్ సూపరిం టెండెంట్ డాక్టర్ ప్రమీలాదేవి పేర్కొన్నారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం ఆసుపత్రిలో అన్నమాచార్య సంకీర్త నల కచేరిని లాంఛనంగా ప్రారం భించారు. సామాన్య ప్రజలతో పాటు ఆసుపత్రిలోని రోగులు వారి సహాయకుల్లో భక్తి భావాన్ని పెంపొందించేందుకు అన్నమాచార్య ప్రాజెక్టు సౌజన్యంతో ప్రతి శుక్ర, శని, ఆదివారాల్లో మూడు రోజులపాటు సంకీర్తన కచేరి,హరికథ గానం ఏర్పాటు చేసినట్లు వివరించారు. టీటీడీకి కృతజ్ఞతలు తెలిపారు ఆర్ఎంఓ డాక్టర్ ఆర్.ఆర్.రెడ్డి మాట్లాడుతూ సంగీతం వినడం ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. అనంతరం ప్రాజెక్టు గాత్ర కళాకారుడు డాక్టర్ కే.సుబ్రహ్మణ్యం ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు శ్రోతలను ఎంతగానో అలరించాయి. బ్రహ్మమొక్కటే, గోవింద గోవిందయని, వేడుకొందామా, ముద్దుగారే యశోద వేదం బెవ్వని వంటి ప్రచారంలో ఉన్న సంకీర్తనలను మృదు మధురంగా గానం చేశారు. ఈ కచేరికి వైలెన్ పై రెడ్డి రాజా తబలాపై బాబురావు శృతి రిథమ్స్‌పై ప్రమీల వాద్య సహకారం సమకూర్చారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ప్రముఖ ఆడిటర్ పి.మురళి, కళాకారుడు ఈశ్వరయ్య పాల్గొన్నారు.



## కార్మికుల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తా : మధుసూదన్ యాదవ్

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సంఘటిత, అసంఘటిత రంగా ల్లో పనిచేస్తున్న కార్మికుల ఆర్థిక అభివృద్ధికి, హోంగార్డ్స్, ఆశా వర్కర్ల, అంగన్వాడి కార్యకర్తల ఉద్యోగ భద్రతకు తన వంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు నాలి మధుసూదన్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్రభారతీయ జనతామజ్దూర్ సంఘ్ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దిశెట్టి శామ్యూల్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకొని నూతన అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మధుసూదన్ యాదవ్ మాట్లా డుతూ భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ దేశవ్యాప్తంగా కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పరిశ్రమను కాపాడండి భవిష్యత్తును కాపాడండి అనే నినాదంతో దేశవ్యాప్తంగా బీజేఎంఎస్ పనిచేస్తుందన్నారు. అదే క్రమంలో రాష్ట్రం లోని కార్మికులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం వారి ఆర్థిక అభి వృద్ధికి పాటుపడుతుందన్నారు. తాను రాష్ట్ర అధ్యక్షునిగా రాష్ట్రంలోని అన్ని వర్గాల కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను కార్మికులకు అందేలా తన తన వంతు బాధ్యతను నెరవేరుస్తానన్నారు. పోలీస్‌శాఖలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్స్, అంగన్‌వాడి, కార్య కర్తలకు, ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించేలా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘాలతో సమావేశాలను నిర్వహించి సంఘాలను బలోపేతం చేస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బీజేఎంఎస్ జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జాటవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరు లక్ష్మీవరప్రసాద్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పలగాని శ్రీనివాసరావు గౌడ్, అమిత్‌షా, యూత్ బ్రిగేడ్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు, పంజాబ్ ఇంచార్జి కోర్సా రమేష్ బాబు, ఎన్సీపీ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మీడియా కన్వీనర్ చేని శివశంకర్, డా బండి యశ్వంత్‌లు పాల్గొన్నారు.



## శివగణేష్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** శుక్రవారం స్థానిక రేణిగుంటరోడ్డులోని గొల్లవానిగుంట క్రికెట్ గ్రౌండ్‌లో శివగణేష్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ వాకర్స్ యొక్క ఆరోగ్యపరిరక్షణ కొరకు వాకర్స్ అసోసియేషన్లు దోహదపడాలని, అందుకు అసోసియేషన్లోని ప్రతిసభ్యుడు కృషి చేయాలని సూచిం చారు. ప్రతినెలా మెడికల్ క్యాంపు నిర్వహించి వాకర్స్‌కు ఆరోగ్య అవగాహన పెంపొందించాలన్నారు. తరువాత ప్రస్తుత అధ్యక్షుడు శంకర్‌నాయుడు చేతులమీదుగా అధ్యక్షుడి పతకంను నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన రాజేంద్ర ధరించి అధ్యక్షుని హోదాను అందు కున్నారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా శంకర్‌రెడ్డి, శంకర్ నాయుడు, అధ్యక్షుడిగా రాజేంద్ర, ఉపాధ్యక్షు డిగాసుబ్రమణ్యం, కార్యదర్శిగా సోమశేఖర్‌రాజు, కోశాధికారి రఘురామయ్య, జాయింట్ సెక్రటరీగా సుదర్శన్ బాబులను ఎన్నుకున్నారు. తరువాత నూతన కార్యవర్గంచే వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్‌కౌన్సిలర్ అర్కాట్ కృష్ణప్రసాద్ ప్రమాణస్వీకారం చేయించారు. తరువాత నూతన అసోసియేషన్‌కు 100 కుర్చీలను, టేబుళ్లను సభ్యులు విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, కిషోర్, నిర్మల్, చల్లా మురళి, రమేష్, సాగర్, జీవీ రమణ పాల్గొన్నారు.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**బుచ్చినాయుడుకండ్రిగ, మేజర్‌న్యూస్:** మండలంలోని విద్యాస్‌వికాస్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ లో కరెస్పాండెంట్ విద్యా ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన, ప్రిన్సిపాల్ మేరీ ఆధ్వ ర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో ఓర్పుతో పాఠాలు చెబుతూ, విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిపే ప్రతి గురువు దైవంతో సమానం అంటూ, మన సమాజంలో గురువుకు విశిష్ట స్థానం ఉందని తల్లిదండ్రులు తర్వాత గురువును పూజిస్తామన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులచే ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## సుధాకర్‌కు జిల్లా ఉత్తమఉపాధ్యాయ అవార్డు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని తంగేళ్ళపాలెం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఊడి సుధాకర్‌యాదవ్‌కు శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తిరుపతి కచ్చపీ ఆడిటోరి యంలో ఉపాధ్యాయ దినోత్సవం వేడు కల్లో జిల్లా ఉత్తమఉపాధ్యాయ అవార్డు కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్ చేతులమీదుగా మెమొంటో, ప్రశంసాపత్రం, శాలువాతో సత్కరించారు.



## దళిత నాయకులపై మీ పెత్తనమేమిటీ?

**అగ్రవర్ణ కులాల వారు పార్టీ అభివృద్ధికి కృషి చేయండి**

**పార్టీలో అందరూ సమానమే**

**పార్టీలో విభేదాలు పెట్టే పనులు మానుకోండి**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని తెలుగుదేశం పార్టీలో ఉన్న అగ్రవర్ణ కులాల వారు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మండలంలోని పునబాక గ్రామానికి చెందిన నాయుడుపేట వ్యవ సాయ మార్కెటింగ్ కమిటీ మాజీ వైస్‌ఛైర్మన్ పునబాక పోలయ్య అన్నారు. మండలంలోని కొత్తూరు పార్టీ కార్యాలయం ఆవరణంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీలో ఉంటున్న అగ్రవర్ణ కులాలకు చెందిన కొంత మంది నాయకులు దళిత నాయకులపై పెత్తనం చలాయిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదనన్నారు.పార్టీ జెండాను మోసిన ప్రతి వారు అందరూ సీనియర్లేనని ఎంతో కాలంగా పార్టీని నమ్ముకొని ఉన్నామ న్నారు. ఎస్సి రిజర్వుడ్ నియోజకవర్గమైన సూళ్లూరుపేటలో మీరు పార్టీ నాయకులపై అధిష్టానంకు ఫిర్యాదు చేయడం ఏమిటని, అదే ఓసి రిజర్వుడ్ నియోజకవర్గంలో ఐతే ఇలా చేయగలరా అని ప్రశ్నించారు. మండల టీడీపీ అధ్యక్ష పదవిని అనుభవిస్తున్న ఒక బీసీ రిజర్వుడ్ కాండిడేట్ సంచిక్రిష్ణయ్య ఉంటే మీరు ఎందుకు ఓర్పు కోలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత నాయకులు పార్టీ పదవులకు అర్హులు కారా అంటూ ప్రశ్నించారు. గతంలో జడ్పీటీసీ పోస్టుకు ఇతర పార్టీకి చెందిన వారు పోటీ పడుతుంటే ఆ సమయం లో మీ నాయకత్వ లక్షణాలు ఏమయ్యాయి, మీ సీనియారిటీ ఏమైంది టీడీపీ పార్టీ తరుపున ఎందుకు పోటీకి దిగలేదు అని ప్రశ్నించారు. మండలంలో ఉన్న ప్రతిఒక్క నాయకుడు కష్టపడి పార్టీని అధికారం లోకి తీసుకొచ్చిన తరువాత ప్రభుత్వాలపై పార్టీ అధిష్టానంకు ఫిర్యాదు చేయడం ఏమిటని వాపోయారు. ఇప్పటికైనా అగ్రవర్ణ కులాలకు చెందిన నాయకులు పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యతిరేక కార్యక్ర మాలకు పాల్పడితే దళిత నాయకులైన మేము ఊరుకునేది లేదన్నారు. ని, మీరు పార్టీ కి నష్టం కలిగించే విధంగా చేసిన పనులు మా దగ్గర మీ చరిత్ర ఉందని మీరు ఇలానే ఉంటే మీపైన మేము కూడ ఫిర్యాదు చేయాల్సి వస్తుందన్నారు. అందరిని కలుపుకొనిపోయి స్థానికసంస్థల, పంచాయతి ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్‌నాయకులు చెంబేడు మాజీ ఎంపీటిసి సభ్యులు వేలూరు రమణయ్య, నాయకులు దోమతోటి సుబ్రహ్మణ్యం, గుంటపూడి రమణయ్య, మారాబత్తిన గురువయ్య ఉన్నారు.



# శ్యామ్ @ స్కామ్

## కూటమి ప్రభుత్వ ప్రతిష్టకే ఎసురా..?



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సూపర్ సిక్స్.. సూపర్ హిట్.. పేరిట అనంత వేదికగా ఈనెల 10న భారీ బహిరంగ సభ నిర్వహించబోతోంది. కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికలకు ముందు మెగా డీఎస్సీ నిర్వహిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి యువతను తమ వైపు ఆకర్షితులను చేసుకుంది. ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీని ప్రకటించి తన ప్రతిష్టను పెంచుకుంది. సూపర్ సిక్స్ పథకాలలో మెగా డీఎస్సీ ఎంత ప్రతిష్టాత్మకమో కూటమి ప్రభుత్వ పెద్దలకు బాగా తెలుసు. అయితే.. ఏముంది గర్వకారణం. ఇంతటి మెగా డీఎస్సీ ప్రకటననే తన అక్రమ కాసుల వనరుగా మార్చుకున్న శ్యామ్ @ స్కామ్ కథను ఈ కథనంలో చూద్దాం.




- మెగా డీఎస్సీ కోచింగ్ పేరిట భారీ అవినీతి...
- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.. బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకే మస్కా..
- తప్పుడు ఫలితాలు చూపి.. విజయోత్సవ సభకు మినిస్టర్‌కు ఆహ్వానం...
- మంత్రి లోకేష్ సీరియస్‌గా పరిగణిస్తే కటకటాల పాలు కాక తప్పదు..

ఏపీ క్రైమ్ బ్యూరో మేజర్ న్యూస్

**ఆ ఒక్కడికే టెండరు**

మెగా డీఎస్సీ ప్రకటించిన వెంటనే ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, మైనార్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు ఆయా సంక్షేమ శాఖల ద్వారా తర్ఫీదును ఇచ్చేందుకు రాష్ట్రంలో బాగా పేరున్న కోచింగ్ సెంటర్లను టెండర్లకు ఆహ్వానించింది. అయితే.. తన వక్ర బుద్ధికి పదును పెట్టిన శ్యామ్ బరిలో నిలిచిన 12 మందిని కాదని ఒక్కడే ఆ టెండర్ను సాధించాడు. ప్రభుత్వం 600 రూపాయలు ఒక్కో విద్యార్థికి ఇస్తామంటే ఈయన 200 రూపాయలకు ఇస్తామని చెప్పి ఆ టెండర్ కూడా దొంగ డాక్యుమెంట్లు చూపించి పొందినట్లు తెలిసింది. ఇక ఇక్కడితోనే ఆ శ్యామ్ నయ మోసాలు ఆగలేదు సుమా.. డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్ అయినప్పుడు ఢిల్లీ యాప్ ద్వారా ఆచార్య యాప్ లో క్లాసులు ఇచ్చినట్లు చూపారు. వీరు చూపిన విద్యార్థులకు పోస్టులు రాకపోవడంతో డీఎస్సీలో టాప్ ర్యాంకులు పొందిన విద్యార్థులకు ముడుపులు ఇచ్చి, వారి ఫలితాలను డబ్బుతో కొని వీరే గతంలో యాప్ లో ఆన్లైన్ క్లాసులు పొందినట్లు చూపించే ప్రయత్నం చేస్తున్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రిని బురిడీ కొట్టించి అధికారుల ద్వారా టెండర్లు అడ్డదారిలో పొందడమే కాకుండా ఇప్పుడు తప్పుడు ఫలితాలు చూపి మరోసారి మంత్రిని మోసం చేసి బిల్లులు పొందుతూ విజయోత్సవ సభకు, ఈ మినిస్టర్ను గెస్ట్ గా పిలిపించి తన తప్పులను మోసాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాడు శ్యామ్.




**మంత్రి లోకేష్ సీరియస్‌గా పరిగణిస్తే కటకటాల పాలు కాక తప్పదు..**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ తన శాఖ పట్ల ఎంత నిబద్ధతగా ఉంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాంటి ఆయన శాఖకు ఎంతో వన్నె తేవడమే కాకుండా.. కూటమి ప్రభుత్వ మైలేజిని అమాంతం పెంచిన మెగా డీఎస్సీ విషయంలో శ్యామ్ చేసిన అతి పెద్ద అవినీతి భారీ కుంభ కోణం పట్ల మంత్రి లోకేష్ సీరియస్ గా పరిగణిస్తే కటకటాల పాలు కాక తప్పదని విద్యావేత్తలు మేధావులు విస్పష్టం చేస్తున్నారు. మరి మంత్రి లోకేష్ దృష్టి సాధిస్తారా..?



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- యువకుడు ప్రాణాలు పోవడం శోచనీయం: ఎమ్మెల్సీ శ్రీకాంత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలోని జనం అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కడ అభివృద్ధి కమిటీ రాజకీయ చైర్మన్, టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్ సూచనలు చేశారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను కుప్పం తీసుకువచ్చారని దీంతో అంచలంచలుగా చెరువులు పూర్తి స్థాయి నీటిమట్టంతో నిండుకుంటున్నాయని అన్నారు. ఇదే క్రమంలో చెరువులను చూసేందుకు జనం పెద్ద ఎత్తున రావడం యువకులు ఈత కోసం చెరువులలో దిగే సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. చెరువులను సందర్శించే సందర్భంలో జాగ్రత్తగా ఉండాలని నీటిలో దిగరాదని సూచించారు. చాలా కాలంగా చెరువులలో నీరు లేకపోవ డంతో పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి ఎక్కడో లోతుగా ఉంటుందో తెలియనంత స్థాయికి చేరిందన్నారు. దీంతో యువకులు సరదాగా ఈతకు దిగితే గుంతల్లోకి వెళ్లిపోవడం, బంకమట్టిలో కూడుకుపోవడం వంటి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటున్నారు. శుక్రవారం సైతం పరమ సముద్రానికి చెందిన యువన్ శంకర్ అనే యువకుడు స్నేహితులతో కలిసి సరదాగా ఈత కొట్టేందుకు పరమ సముద్రం చెరువులోకి వెళ్లారని తీరా స్నేహితులు బయటకు వచ్చి యువన్ శంకర్ మాత్రం రాలేదని.. ఆవేదన చెందారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు జాగ్రత్తలు వహించాలని కోరారు. యువన్ శంకర్ కోసం ప్రత్యేక గాయంపు చర్యలు చేపట్టేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. యువన్ శంకర్ సరదాగా ఈత కొట్టేకి వెళ్లి ప్రాణాలు కోల్పోవడం శోచనీయం అన్నారు. అదమరిస్తే ఇలాంటి సంఘటనలే పునరావతం అయ్యే అవకాశాలు ఉన్నందున ప్రతి ఒక్కరు చెరువులను సందర్శించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చేతులు జోడించి ప్రార్థిస్తున్నట్లు కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్, రెస్కో చైర్మన్ ప్రతాప్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మల్లానూరు మురుగేష్, మండల కో క్లస్టర్ ఇంచార్జ్ వేడి స్థానికులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## నేడు తిరుమలలో అనంత పద్మనాభ వ్రతం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో నేడు (శనివారం) అనంత పద్మనాభ వ్రతాన్ని టీటీడీ ఘనంగా నిర్వహించనుంది. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీవారి సుదర్శన చక్రత్తాళ్వారును ఆలయం నుండి ఊరేగింపుగా శ్రీభూవరాహస్వామి ఆలయం పక్కనున్న స్వామివారి పుష్కరిణి చెంతకు తీసుకువెళ్లి అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం శ్రీవారి సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్వామి పుష్కరిణిలో అభిషేకాదులు నిర్వహించి తిరిగి ఆలయానికి వేంచేపు చేస్తారు. ప్రతి ఏటా ఈ పర్వదినాన దేశవ్యాప్తంగా ఉన్న 108 శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాలలో అనంత పద్మనాభ వ్రతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల శ్రీ వైష్ణవ దివ్య దేశాలలో ప్రధానమైనది కావడంతో అనంత పద్మనాభ వ్రతాన్ని అర్చకులు ఘనంగా నిర్వహిస్తారు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరి రోజున, వైకుంఠ ద్వాదశి, రథసప్తమి, అనంత పద్మనాభవ్రతం పర్వదినాలలో మాత్రమే చక్రస్నానం నిర్వహిస్తారు.

## ముగిసిన శ్రీ గోవిందరాజస్వామివారి పవిత్రోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన పవిత్రోత్సవాలు శుక్రవారం పూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాలు నిర్వహించారు ఉదయం 11.00 గం.ల నుండి 12.30 గం.ల వరకు స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించారు. తదుపరి సాయంత్రం 5.30 గం.ల నుండి 6.30 గం.ల వరకు ఉత్సవ మూర్తులకు తిరువీధి ఉత్సవం, అనంతరం రాత్రి 07.30 గం.ల నుండి 09.30 గం.ల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, ప్రబంధ శాత్తుమొర, వేద శాత్తుమొర చేపట్టారు. రాత్రి 9.30 నుండి 10.30 గం.ల వరకు ఉత్సవ మూర్తులు, కుంభం విమాన ప్రదక్షిణంగా సన్నిధికి వేంచేపు చేస్తారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయంగార్, చిన్న జీయంగార్, ఆలయ డిప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, ఏఈవో ఏ.బి నారాయణ చౌదరి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కొరతపై రైతుల అనుమానాలు నివృత్తి చేయాలి

**- ఎంపీ గురుమూర్తి**



**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారని తెలుపుతూ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఇటీవల కేంద్ర రసాయనాల, ఎరువుల మంత్రికి లేఖ రాశారు. ఖరీఫ్ 2025 సీజన్‌లో ఎరువుల కొరత రైతులను తీవ్రంగా ప్రభావితం చేస్తోందని, వెంటనే తగినంత యూరియా సరఫరా చేయాలని తన లేఖలో కోరారు. రాష్ట్రంలో యూరియా అవసరం సుమారు 39 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉందని, అయితే అందుబాటులో ఉన్న నిల్వలు సరిపోవడం లేదని పేర్కొన్నారు. ఫలితంగా రైతులు ఎరువు కేంద్రాల వద్ద గంటల తరబడి క్యూలలో నిలబడాల్సి వస్తోందని, కొనుగోళ్లపై పరిమితులు విధించబడుతున్నాయని, దీని కారణంగా యూరియా ధరలు పెరగడం వలన పంట సాగుపై రైతులలో ఆందోళనలు పెరుగుతున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా ఎంపీ లేఖకు ప్రతిస్పందిస్తూ యూరియా సరఫరా వివరాలు వెల్లడించారు. 2025 ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 20 వరకు ఆంధ్రప్రదేశ్‌కు 6,33,940 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంచామని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవసరం 4,08,451 మెట్రిక్ టన్నులు మాత్రమేనని తెలిపారు. అమ్మకాలు 4,76,160 మెట్రిక్ టన్నుల వరకు జరిగి, ప్రస్తుతం 1,57,780 మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయని తెలిపారు. యూరియా సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేవని, రాష్ట్రంలో అందుబాటు సక్రమంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తగా పర్యవేక్షించాలని, ఏవైనా ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని తన శాఖ అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఈ లేఖపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి స్పందిస్తూ సరిపడా నిల్వలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేస్తుంటే, రాష్ట్రంలో యూరియా అందుబాటులో లేక రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా నిల్వలు బ్లాక్ మార్కెట్ కి తరలుతున్నాయా లేక కృత్రిమ కొరత సృష్టిస్తున్నారా అనే అనుమానాలు రైతులలో వ్యక్తమవుతున్నాయని ఆయన తెలిపారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందాన రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితి తయారయ్యిందని ఎంపీ ఎద్దేవా చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని యూరియా కొరత సమస్యను పరిష్కరించి, రైతుల అనుమానాలు నివృత్తి చేయాలని కోరారు.

# చెరువుల్లో.. అక్రమ నిర్మాణాలు..!





- మమ్మల్ని ప్రశ్నించే నాధుడు ఎవరు!
- వైసిపి బకాసురుని మించిన నేటి బకాసురులు.!
- రెవిన్యూ అధికారులు ఎలా ఉంటారు అని ప్రశ్నిస్తున్న కబ్జాదారులు..!

పుంగనూరు నియోజకవర్గ పరిధిలో గత ప్రభుత్వంలో భూపకాసురులు ఏర్పడి నియోజకవర్గ పరిధిలో గల డికెటి తోపాటు ఇతరుల ఆధీనంలో ఉన్న పోరంబోకు భూములనే కాకుండా ప్రభుత్వ సంస్థలకు చెందిన ప్రభుత్వ భూములను సైతం దర్జాగా దోచుకుతున్నారు అంతే కాకుండా నియోజకవర్గానికి కాకుండా రాష్ట్రానికి పెద్దాయనగా పేరుందిన ఓ ప్రజా ప్రతినిధి అండదండలతో వారు ఆడిందే ఆటలు అంతా అంతా కావు అధికారం పోయిన నేటికీ వారు కొంతమంది కూటమి నాయకులతో జత కలిసి వాటాలు వేసుకుంటూ మరి నేటికీ ఆ దందాల కొనసాగిస్తున్నారు అని నియోజకవర్గ పరిధిలో చెక్కర్లు కొడుతున్నాయి ... గత ప్రభుత్వ హయాంలో అయితే భూములు పై పడ్డా బకాసురులు కొన్ని చెరువులను చెరువులకు సంబంధించిన ఆయకట్టు భూములను వదిలివేయడంతో ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోని కొంతమంది నాయకులు బడా నాయకుల పేరు చెప్పి చెరువు భూములను కూడా వదలకుండా చరబట్టి మరి నిర్మాణాలను చేపడుతున్నారు. అడిగే నాధుడు లేకపోవడంతో ఇబ్బడి మబ్బడిగా ఎక్కడపడితే అక్కడ వారి కంటి చూపు మేరకు కనబడిన డీకే డి పోరంబోకు చెరువు భూములు అని తేడా లేకుండా ఆక్రమిస్తున్నారని తెలుస్తోంది. నియోజకవర్గ పరిధిలోని ఏ మండల తాసిల్దారు కూడా వీరిని ప్రశ్నించే పరిస్థితి లేకపోవడంతో వారు ఆడింది ఆట పాడింది పాటగా తయారైంది. ప్రభుత్వ భూములను సంరక్షించి కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ విభాగాలకు ఉన్న ఆ రెవెన్యూ విభాగాలు ప్రస్తుత కూటమి ప్రభుత్వ పెద్దల కనుసైగల్లో ఉండడంతో భూములకు రక్షణ లేకుండా పోయింది అని తెలుస్తోంది. గత ప్రభుత్వంలో అయితే ఆ నాయకులు ఏ ఒక్క రెవెన్యూ అధికారులు కూడా లెక్క చేసిన దాఖలు లేకపోవడంతో వారు భూపకాసురులుగా మారి కోట్ల విలువ చేసే భూములను బినామీ పేర్లతో స్వాహా చేశారు. తామేమి తక్కువ కాదంటూ ఈ కూటమి ప్రభుత్వంలోని కొంతమంది నాయకులు సైతం వారి దారిలోనే ప్రయాణిస్తూ తాము వారికి ఏమీ తక్కువ కాదంటూ అందిన కాడికి అందినంతా ప్రభుత్వ భూమిని స్వాహాకు శ్రీకారం చుట్టి అందిన కాడికి అందినంత భూమిని భాగాలువేసేసుకుంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎట్టి పరిస్థితులలో కూటమి ప్రభుత్వం చేయకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పక్కాగా చెబుతున్న పుంగనూరు నియోజకవర్గ పరిధిలో మాత్రం ఆయన ఆదేశాలను కూటమి ప్రభుత్వంలోని కొంతమంది నాయకులు ఏ మాత్రం ఖాతారు చేయకుండా వ్యవహరిస్తున్నారన్న ఫిర్యాదు కూడా అధిష్టానం వైపుకు వెళ్లడం జరిగింది. అయినా వారిలో ఏలాంటి మార్పు రాలేకపోవడంతో వారిపై గట్టి నిగా పెట్టి చర్యలకు అధిష్టానం ఉపక్రమించినట్లు తెలిసింది. కూటమి అధికారంలోని బడా నాయకుడి అండతో మండల పరిధిలోని భీమగాని పల్లి పంచాయతీ రాంపల్లి గ్రామానికి చెందిన వీరప్ప కుంట చెరువులో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి .గతంలో ఈ చెరువుకు రెవిన్యూ అధికారులు చుట్టూ ట్రంచ్ఏర్పాటు చేశారు. అయితే ఇప్పుడు ఆక్రమణదారులు ట్రంచిని సైతం పూడ్చివేచి ఏదేచ్చగా నిర్మాణాలు చేపడుతున్నారు. గత ప్రభుత్వ ములో భూములు మాత్రమే కబ్జా చేస్తుంటే ఇప్పుడు చెరువులను, కుంటలను, వాగులను, వంకలను కూడా ఏదేచ్ఛగా కబ్జా చేసి ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. రెవిన్యూ అధికారులు గత రెండు రోజులు ముందు వీరప్ప కుంట చెరువు దగ్గరకు వెళ్లి చెరువును కబ్జా చేసి నిర్మాణం చేపట్టిన వారిని నిర్మాణాలు చేపట్ట రాదని హెచ్చరించారు. అయినా మీరెవరు మమ్మల్ని ప్రశ్నించేది మాకు నాయకుల అండదండలు ఉన్నాయి మమ్మల్ని ప్రశ్నించే నాధుడు ఎవరు అంటూ వారు తమ పని తాము చేసుకు పోతున్నారు. ఇది కేవలం ప్రజల కంటికి తెలిసిన ఉదాహరణ మాత్రమే ఇంకా నియోజకవర్గ పరిధిలో అనేక చెరువులను కూడా ఆక్రమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని కూడా తెలుస్తోంది. కోట్లపై ప్రభుత్వం మే కదా తాము చేస్తే మరొక పార్టీపై పడుతుందన్న ధీమాతో కూటమి నాయకుల వ్యవహరిస్తున్నట్లు కూడా గుసగుసలు వినిపిస్తోంది. పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని పుంగనూరు పట్టణంలో కూడా ప్రభుత్వానికి చెందిన స్థలాలను లీజుల పేరుతో స్వాధీనం చేసుకుంటున్నారని కొంతమంది ఆరోపిస్తున్నారు వీటన్నిటి గురించి నేటి దినపత్రిక సూర్య పాఠకులకు మరో సంచికలో తెలియజేయునది. అదేవిధంగా ప్రస్తుతం చెరువులు ఆక్రమించి నిర్మాణాలను చేపడుతున్న వారి గురించి వారి వెనుక ఉన్న బడా నాయకుడి గురించి కూడా పాఠకుల ముందుకు నేటి దినపత్రిక సూర్య తీసుకురానున్నది.

– చిత్తూరుబ్యూరో మేజర్‌న్యూస్

## ప్రపంచ దేశాలలో గుర్తింపు కలిగిన నేత చంద్రబాబు

**– టిపిపిఎం స్కూల్ విద్యార్థి చంద్రబాబు కావడం గర్వకారణం...**
**– టిడిపి రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్ రెడ్డి...**

**తిరుపతి,మేజర్ న్యూస్ :** ఆనాడు తిరుపతి టంగుటూరి ప్రకాశం పంతులు పాఠశాలలో చదివిన విద్యార్థి చంద్రబాబు నాయుడు నేడు ప్రపంచ దేశాధి నేతల చేతుల్లో ప్రశంసలు అందుకుంటున్న నేత కావడం ఎంతో గర్వకారణమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకులు సూరా సుధాకర్ రెడ్డి కొనియాడారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం టి పి పి ఎం స్కూల్లో సురా సుధాకర్ రెడ్డి అధ్యక్షతన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయునిగా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా పదవులు గడిచారని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తును తరగతు గదుల్లో నిర్ణయించబడుతుందని పార్లమెంటు అసెంబ్లీలలో నిర్ణయించబడదని పేర్కొన్నారు. టి పి పి ఎం స్కూల్లో చదివిన పూర్వపు విద్యార్థి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేడు ప్రపంచ దేశాలు మెచ్చుకోగలిగిన గొప్ప వ్యక్తిగా ఒక ఉదాహరణ అని చెప్పారు. ఆనాడు టీ పి యం స్కూల్ హెడ్మాస్టర్ గా ఉన్న కె.వి నరసింహమూర్తి చంద్రబాబు భవిష్యత్తులో వక్తగా, నాయకుడిగా ఎదుగుతారని చెప్పినారని గుర్తు చేశారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ దేశాల అధినేతలతో పాటు ఎంతోమంది అంతర్జాతీయ ప్రముఖులు కీర్తించబడుతున్న మహానీయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జీవితాన్ని నేడు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా, విద్యావంతులుగా, అధికారులుగా, రాజకీయవేత్తలుగా ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. టి పి పి యం స్కూల్ కు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, ఆ స్కూల్లో చదివిన విద్యార్థులు నేడు ఉన్నతమైన స్థానాలలో ఉంటూ జీవితాన్ని గడుపుతున్నారని కొనియాడారు. అనంతరం ఆనాడు విద్యను బోధించిన ఉపాధ్యాయులు జయభారతి, మల్లికార్జున రెడ్డి లను టిడిపి రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్ రెడ్డి నేతృత్వంలో పూర్వపు విద్యార్థులు పూలమాలలు వేసి శాలువులతో ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థుల సంఘం నేతలు ఎస్ బాలకృష్ణ, గంగి గోపాల్ రెడ్డి, టి ఏ పి నారాయణ, గిరి, త్యాగరాజన్, డాక్టర్ పశుపతి పాల్గొన్నారు.






## శ్రీసిటీలో స్మైల్ ఎకో నూతన పరిశ్రమ ప్రారంభోత్సవం

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వ్యక్తిగత పరిశుభ్రత ఉత్పత్తులు (శానిటరీ న్యాప్‌కిన్స్) తయారు చేసే 'స్మైల్ ఎకో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్' నూతన పరిశ్రమ శుక్రవారం శ్రీసిటీలో ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ఐటీ సలహాదారు, పద్మశ్రీ డాక్టర్ టి.హనుమాన్ చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొని, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున పరుచూరి సమక్షంలో లాంఛనంగా పరిశ్రమను ప్రారంభించారు. ?20 కోట్ల పెట్టుబడితో స్థాపించబడిన ఈ ప్లాంట్ ఏడాదికి 259.2 మిలియన్ ల శానిటరీ న్యాప్‌కిన్ లను తయారు చేస్తుంది. దాదాపు 200 మందికి ఉద్యోగాలు లభిస్తుంది. స్థానిక ఉపాధి, మహిళల ఆరోగ్య అవసరాలకు దోహదపడుతుంది. దీని ఉత్పత్తులు దేశీయ మార్కెట్ తో పాటు విదేశాలకు ఎగుమతులు చేయబడతాయి. స్థానికుడు, నాడు శ్రీసిటీ ఉద్యోగి నేడు పారిశ్రామికవేత్తగా మారిన 'స్మైల్ ఎకో' ఎండీ మల్లికార్జునను ఈ సందర్భంగా డాక్టర్ సన్నారెడ్డి అభినందించారు. మల్లికార్జున పయనం స్థానిక యువతకు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ ప్రాంతం నుంచి ఇంకా పలువురు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.దేశ టెలికం సంస్కరణలలో ప్రముఖ పాత్ర వహించిన మహోన్నత వ్యక్తి హనుమాన్ చౌదరిచే ఈ పరిశ్రమ ప్రారంభం కావడం అత్యంత శుభపరిణామం అని వ్యాఖ్యానించారు. ఆయన 94 ఏండ్ల వయస్సులోనూ శ్రమను లెక్కచేయక ఎంతో ఉత్సాహంతో శ్రీసిటీ సందర్శనకు రావడం, పలు కార్యక్రమాల్లో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనువైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థతో 240 పైచిలుకు పరిశ్రమల స్థాపనతో పాటు ఈ ప్రాంత సామజిక, ఆర్థిక ప్రగతికి చొరవ చూపుతున్న శ్రీసిటీ యాజమాన్య కృషిని డాక్టర్ హనుమాన్ చౌదరి ప్రశంసించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీసిటీలోని పలు పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆదివారం కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయం మూసివేత

పుంగనూరు, మేజర్ న్యూస్: పట్టణ పరిధిలోని కోనేటి వద్ద వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం తిరుమల తిరుపతి దేవస్థానం అధికారుల ఆదేశాల మేరకుమూసివేస్తున్నట్లు టెంపుల్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. చంద్ర గ్రహణం 7 వ తేదీ రాత్రి 09.50 నుండి 8 వ తేదీ సోమవారం తెల్లవారుజామున 1.31 వరకు ఏర్పడనుంది. ఇందులో భాగంగా గ్రహణ సమయానికి 8 గంటల ముందు ఆలయాన్ని మూసి వేస్తున్నామన్నారు. 7 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 1.50 కి ఆలయాన్ని మూసి వేసి తిరిగి 8 వ తేదీ సోమవారం ఉదయం 3.00 గంటలకు ఆలయాన్ని తెరిచి సుద్ధి, పుణ్యహవచనం, అభిషేకం గ్రహణానంతరం చేపట్టవలసిన క్రతువులను ఆలయ అర్చకులు నిర్వహించి యధావిధిగా 05.30 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతి ఇస్తారని, పౌర్ణమి సందర్భంగా జరగవలసిన గరుడసేవ ని కూడా రద్దు చేయడం జరుగుతుందన్నారు.

## సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలసిన



శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు మంత్రోచ్చారణ నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కోదండపాణి మొదలియార్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, ముఖ్య కార్య నిర్వహణ అధికారి బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రసాద్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, సహాయ కార్యదర్శి సుబ్బరాయులు యాదవ్, కృష్ణ స్వామి రాజు, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేహ,గిరీష్ కుమార్ వివాహ మహోత్సవానికి మంత్రి సత్య కుమార్‌కు ఆహ్వానం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని శ్రీ కన్వెన్షన్ లో అక్టోబర్ 1వ తేదీన జరగనున్న తన కుమార్తె నేహ,గిరీష్ కుమార్‌ల వివాహ మహోత్సవానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ కు నాయుడుపేట పట్టణానికి చెందిన బిజెపి నేత దువ్వూరు మధుసూదన్ రెడ్డి శుభలేఖ అందజేశారు.గుంటూరులో శుక్రవారం జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్‌ను దువ్వూరు మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తన కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ మంత్రి సత్య కుమార్ కు శుభలేఖ అందజేశారు.వారి వెంట బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి బొల్లకాయల విజయభాస్కర్,బిజెపి మాజీ జిల్లా కార్యదర్శి ఆశా చెంచు కృష్ణయ్య ఉన్నారు.

## విశ్రాంత అధ్యాపకుల సహకారం అవసరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ మరింత అభివృద్ధి పథంలో నడవాలంటే



విశ్రాంత అధ్యాపకుల సహకారం అవసరమని వీసీ సీహెచ్ అప్పారావు అభిప్రాయపడ్డారు. వర్సిటీ సెనేట్ హాల్లో విశ్రాంత ఆచార్యుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథి విచ్చేసి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు మానవీయ విలువల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. విశ్రాంత అధ్యాపకులు వర్సిటీకి చేసిన చేవలు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ భూపతినాయుడు, విశ్రాంత ఆచార్యులు సంఘం అధ్యక్షుడు ఆచార్య పాపారావు, కార్యదర్శి కృష్ణమూర్తి, ఆచార్య మునిరత్నం, ఆచార్య కోదండరామిరెడ్డి, పెద్ద సంఖ్యలో విశ్రాంత అధ్యాపకులు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.కోటి విరాళం

**తిరుమల మేజర్‌న్యూస్:** టీటీడీ శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి బెంగళూరుకు చెందిన ఓ అజ్ఞాత భక్తుడు శుక్రవారం రూ.1,00,50,000 (ఒక కోటి యాభై వేల రూపాయలు) ను విరాళంగా అందించారు.ఈ మేరకు దాత విరాళం డీడీని తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు అందజేశారు

## రైతుల పక్షాన పోరాటం చేస్తాం : ఎంపిపి అనిల్ రెడ్డి

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట మండల అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వ



హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత 5 సంవత్సరాలు వైకాపా ప్రభుత్వ పరిపాలనలో రైతుల కోసం ప్రత్యేకంగా రైతుల కోసం రైతు బరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు కావలసిన ఎరువులు, పచ్చిరొట్టి విత్తనాలను సకాలంలో అందించిన ఘనత మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని అన్నారు. అయితే ప్రస్తుతం కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రైతులు ఒక యూరియా బస్తా ఉదయం నుంచి క్యూలో నిలబడే పరిస్థితి ఈనాడు దాపరించదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రవేటు వ్యక్తులకు వచ్చిన అర కొర ఎరువులను ముట్ట చెప్పి రైతులను మాత్రం నిలబడుతున్నారన్నారు. 9 తేదీన వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పర్యవేక్షణలో సూళ్లూరు పేట ఆర్ . డి. ఓ కార్యాలయం వద్ద రైతుల పక్షాన నిలబడి పోరాటం చేపడ తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెట్టి వేణు, సుబ్రమణ్యం రెడ్డి మీజూరు రామక్రిష్ణ, మోహన్ రెడ్డి, చిలకా యుగంధర్, మాదర పాకం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# టెక్నాలజీని ఉపయోగించి ఏనుగుల కట్టడికి చర్యలు : ఎమ్మెల్యే అమర్

**-త్వరలో 50 హెక్టార్లలో కార్యరూపందాల్చనున్న ఎకోటూరిజం ప్రాజెక్టు**

**-రాష్టంలోనే కుంకీ ప్రాజెక్టు చాలా ప్రతిష్టాత్మకమైనది**

**-పర్యావరణ పరిరక్షణ... జంతు సంరక్షణకు కృషి**

**- ఏనుగుల దాడులతో నష్టపోయిన 80 మంది బాధితులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా రూ. 12.77 లక్షల పరిహారపు చెక్కుల పంపిణి**



**పలమనేరు మేజర్ న్యూస్:** ఏనుగుల దాడుల నుంచి పంట,ప్రాణ నష్టాల నివారణకు ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే కుంకీ ఏనుగుల ప్రాజెక్టు తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో టెక్నాలజీతో పాటు కుంకీల ద్వారా పూర్తిగా ఏనుగుల దాడులను నివారించనున్నామన్నారు. రైతుల పంటలకు నష్టం జరగకుండా ఏనుగుల కదలికలను గుర్తించే విధంగా చిప్ ల ఏర్పాటుతో పాటు,హ్యాంగింగ్ సోలార్ ఫెన్సింగ్, కుంకీ ఏనుగుల ద్వారా కట్టడి చేయనున్నామని వివరించారు. ఇంకా కుంకీ ఏనుగుల ప్రాజెక్టుకు ఎదురుగా 50 హెక్టార్లలో ఎకో టూరిజం ప్రాజెక్టు త్వరలో కార్యరూపం దాల్చనుందని దీంతో ఆదాయం పెరగడంతో పాటు ఉపాధి అవకాశాలు ఈ ప్రాంత వాసులకు రానున్నాయన్నారు. ఎన్నికల అనంతరం రాష్ట్రంలోనే కుంకి ఏనుగుల ప్రాజెక్టు ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాంతంలో ఏర్పాటు కావడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టుతో ఓవైపు రైతులకు మేలు చేసుకుంటూ పర్యావరణ సమతుల్యాన్ని పాటించడమే గాక జంతు సంరక్షణ, వాటి నుంచి దాడులను నివారించుకోవడం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

**పంట,ప్రాణ నష్ట బాధితులకు పరిహారపు చెక్కుల పంపిణీ :** పలమనేరు అటవీ రేంజ్ పరిధిలో ఏనుగుల దాడులతో పంట,ప్రాణ మరియు ఆస్తి నష్టపోయిన 80 మంది బాధితులకు రూ 12.77 లక్షల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా పంపిణీ చేశారు.అందులో పంట నష్టపోయిన 78 మందికి రూ. 7 02,840/,పాడి ఆవు నష్టపోయిన ఓ రైతుకు రూ.75 వేలు, ప్రాణనష్టం వాటిల్లిన బాధిత కుటుంబీకులకు రూ.5 లక్షల పరిహారపు చెక్కులను ఆయన అందజేశారు.ఈ కార్యక్రమాలలో సబ్ డి ఎఫ్ వేణుగోపాల్ రెడ్డి ఎఫ్ ఆర్ ఓ నారాయణలతో పాటు ఎఫ్.ఎస్.ఓ సుకుమార్, రమేష్ లు ఎఫ్.బీ.వోలు సిబ్బందితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కిషోర్ గౌడ,ఆనంద,సోమశేఖర్ గౌడ్,నాగరాజు రెడ్డి,కుట్టి, జనసేన నాయకులు దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అమర్ ను కలసిన పీఆర్ ఈఈ

**పలమనేరు మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని పంచాయతీ రాజ్ ఈఈ నవీన్ కుమార్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతపురం జిల్లా నుంచి చిత్తూరు జిల్లాకు బదిలీపై వచ్చిన ఆయన మొదటి సారి ఎమ్మెల్యేను



స్థానిక అధికారులతో కలసి వచ్చి ఆయన్ను కలిశారు. పెండింగ్ లో ఉన్న పనులన్నీ పూర్తి అయ్యేందుకు సహకరించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఈఈ ను కోరగా వెంటనే అన్నింటినీ పరిశీలించి పూర్తి చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఏఈ శ్రీనివాసులు, లక్ష్మీపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా.నెలవల విజయ శ్రీకి సన్మానం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల



విజయ శ్రీని టిడిపి నేత కాపులూరు చక్రపాణి ఘనంగా సన్మానించారు. శుక్రవారం ఓజిలి మండలం కురుగొండ సహకార సంఘం అధ్యక్షులుగా డాక్టర్ దారా అంకయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యేకి టిడిపి నేత కాపులూరు చక్రపాణి శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. అలాగే కురుగొండ సహకార సంఘం అధ్యక్షులు డాక్టర్ దారా అంకయ్యకు శాలువా కప్పి,పుష్పగుచ్చం అందజేసి,సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాలికల వసతి గృహానికి రోడ్డు ఏర్పాటు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం నందు వర్షాకాలం వస్తే కనీసం నడవడానికి కూడా అవకాశం లేకుండా మొత్తం బురద మయం అవుతుంది. ఈ సమస్యను



నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఏ నాగురయ్య దృష్టికి తీసుకురాగా తన సొంత నిధులతో సుమారు 100 మీటర్ల వరకు రోడ్డు వేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రోటరీ క్లబ్ గవర్నర్ రవీంద్ర చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా రోటరీ క్లబ్ తరపున మీకు వసతి గృహానికి ఏ అవసరం వచ్చినా సరే మా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే అన్ని రకాలుగా సహాయ సహకార అందిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఏ నాగూరయ్య, సెక్రటరీ బి సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, జై రాజగోపాల్, రామ్మోహన్, కృష్ణారావు, సోమశేఖర్, రామచంద్రారెడ్డి, హరిబాబు, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, సుజిత్, ప్రసాద్, శంకర్ లాల్, ఉపాధ్యాయులు, హాస్టల్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** చిత్తూరు నియోజకవర్గ పరిధిలో ఇద్దరు లబ్ధిదారులకు రూ. 16.25 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పంపిణీ చేశారు. శుక్రవారం బీవీ రెడ్డి కాలనీలోని ఎమ్మెల్యే



నివాసంలో చెక్కులను లబ్ధిదారులకు అందించారు. చిత్తూరు రూరల్ మండలం ఎగువ కండిక గ్రామానికి చెందిన మానసకు బోన్ మ్యారోకి సంబంధించి చికిత్స కోసం రూ.9.75 లక్షల చెక్కులు అందించారు. చిత్తూరు పదో వార్డుకు చెందిన గిరిధర్ లివర్ సంబంధిత చికిత్స కోసం రూ.6.50 చెక్కులు పంపిణీ చేశారు. వైద్య చికిత్సల కోసం సహాయం చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే గురజాలకు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రఘు, శ్యామ్, మేషక్, మోహన్ రాజ్, కంద, పచ్చయప్ప, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురం ఎస్ఐగా భక్తవత్సలం



**రామచంద్రపురం మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా ఎస్ పి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు రామచంద్రపురం మండలం ఎస్సైగా భక్తవత్సలం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అన్నమయ్య జిల్లా సంబేపల్లి పోలీస్ స్టేషన్ నుంచి ఆయన బదిలీపై రామచంద్రపురం పోలీస్ స్టేషన్ కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. తమ సిబ్బందితో కలిసి శాంతి భద్రతలను కాపాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తవణంపల్లి ప్రజలకు మెరుగైన వైద్యం

**తవణంపల్లి మేజర్‌న్యూస్ :** తవణంపల్లి గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో డాక్టర్ ప్రియాంక ముందంజలో ఉన్నారు. ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ, రోగులకు ప్రత్యేక వైద్య చికిత్స అందిస్తున్నారు.“రోగులు నా బంధువులు, మిత్రుల్లా ఉంటారు. వారికి నేను



ఎప్పుడూ అండగా ఉంటా. రోగులకు నేను ఉన్నాను అన్న భరోసా కల్పించడం నా బాధ్యత” అని డాక్టర్ ప్రియాంక తెలిపారు.రోగుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, అవసరమైన మందులు, చికిత్సలను ఆలస్యం లేకుండా అందిస్తున్నారు. వైద్య సేవలలో నాణ్యతతో పాటు మానవత్వాన్ని కలిపి అందించడం ద్వారా గ్రామ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు.తవణంపల్లి పరిసర ప్రాంతాల నుంచీ కూడా చాలామంది రోగులు డాక్టర్ ప్రియాంకను ఆశ్రయిస్తున్నారు. ప్రతి పేషెంట్‌కి సమాన ప్రాధాన్యత ఇస్తూ, మంచి వైద్యాన్ని అందించడం ద్వారా ప్రజలకు ఆపన్నహస్తం అవుతున్నారు.ప్రజలు మాట్లాడుతూ... “మాకు ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చినా వెంటనే స్పందించి, మంచి వైద్యం అందిస్తున్నారు.

## ఉచిత కంటి చికిత్స శిబిరం




**యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరి సుచి జోడి చింతల కార్యాలయంలో సూచి స్వచ్ఛంద సంస్థ అధినేతలు పాలు విజయకుమార్ గ్లోరీ విజయ్ కుమార్ చెన్నై శంకర్ నేత్రాలయ ఆసుపత్రి మురళీకృష్ణ వారిచే ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా 40 మంది హాజరయ్యారు 20 మంది ఆపరేషన్ కొరకు వీరిని చెన్నై శంకర్ నేత్రాలయ ఆసుపత్రికి వారి వాహనంలో తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తిరిగి జోడి చింతల గ్రామానికి తీసుకు రావడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ వైద్యులు మురళీకృష్ణ సుచి సిబ్బందులు వరదరాజ్ జాన్సన్ జాకబ్ యోవాన్ పాల్గొన్నారు.

## కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలి

**- తుడా చైర్మన్‌కు వినతి**



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలంటూ మండలానికి చెందిన పలువురు టిడిపి నాయకులు కార్వేటి నగరం యువత, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తుడా చైర్మన్ టి టి డి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. తిరుపతి జిల్లాకు సమీపంలో ఉన్న కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలిపితే తమ అన్ని విధాల సౌకర్యవంతంగా ఉంటుందని వ్యాపార పరంగాను చదువుల పరంగాను తమ విన్నపాని గౌరవనీయులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించాలని కోరారు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని తుడా చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. చంగల్ రాల్ యాదవ్. ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు. ఎం రవి యాదవ్. వాసుదేవ రెడ్డి జగన్నాథం గురువర్మ మురళి. రాజేష్. వినయ్. వెంకట కృష్ణయ్య యాదవ్ బాలాజీ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మట్టి అక్రమ తరలింపు

**- చెరువులో ఇష్టరాజ్యంగా మట్టి తవ్వకాలు**

**- పట్టించుకోని అధికారులు**



**బాలాయపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని కడగుంట గ్రామంలోని చెరువులో పట్టపగలే ఒక ఎక్సవేటర్ 10 ట్రాక్టర్లతో అక్రమ తవ్వకాలు సాగిస్తున్నా అధికారులు పట్టించుకున్న పాపానపోలేదని గ్రామస్థులు వాపోతున్నారు. చెరువులో బావులు బావులుగా మట్టి తోడేయడంతో మూగ జీవాలు ఆ గోతులలో పడి మృతి చెందుతాయో అన్న ఆందోళన ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇష్టారాజ్యంగా మట్టి అక్రమ తవ్వకాలు సాగిస్తూ ఉన్నా పోలీసులు,రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు మామూళ్ళ మత్తులో పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## అఘాయిత్యాలపై బాలికలు అవగాహన కలిగి ఉండాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** బాలికలపై జరిగే అఘాయిత్యాలపై బాలికలు స్వీయ రక్షణ కలిగి ఉండాలని నగిరి డి.ఎస్.పి మహమ్మద్ అజీజ్ అన్నారు. శుక్రవారం వెదురుకుప్పం బాలికల వసతి గృహంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ చట్టాలపై బాలికలు అవగాహన పెంచుకోవాలని కోరారు. బాలికల వసతి గృహంలోని 50 మంది బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ ఎలా చేసుకోవాలన్న కార్యక్రమం పై అవగాహన కల్పించారు. అనంతరం బాలికలకు పుస్తకాలు మరియు పెన్నులు, పెన్సిళ్లను అందజేశారు. కార్యక్రమంలో వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## 8న ఎస్వీయూలో జాబ్మేళా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో 8వ తేదీన జాబ్మేళా నిర్వహించనున్నట్లు కార్యాలయాధికారి టి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమో, డీ, బీ, ఎంఫార్మసీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9533889902, 7989810194 సంప్రదించాలని సూచించారు.

## జిల్లాస్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా పి.చినబాబు



**సత్యవేడు, మేజర్ న్యూస్:** మండలంలోని ఇరుగుళం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పనిచేస్తున్న పి.చినబాబు జిల్లాస్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం తిరుపతి కచ్చాపి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ప్రధానోపాధ్యాయులకు ఎంపికైన చినబాబుకు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చినబాబు మాట్లాడుతూ జిల్లాస్థాయి ప్రధానోపాధ్యాయులుగా అవార్డు అందుకోవడం బాధ్యతలు మరింత పెంచిందన్నారు. పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేటట్టు ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు.

## శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో మూడవరోజు ఉదయం యాగశాలలో విశేష పూజలు, హారతులు, పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఆలయ స్థానాచార్యులు సాయినాథ్ గురుకుల్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాకారోత్సవం జరిపారు. కార్యక్రమంలో ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, అభిషేక్ గురుకుల్, సురేష్ గురుకుల్, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో టిడిపిని బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యం

**– చిత్తూరు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు దామా లీలావతి**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని చిత్తూరు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు దామా లీలావతి తెలిపారు. గురువారం రాత్రి చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన సమావేశంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నియోజకవర్గ మహిళా కమిటీ పదవులను ప్రకటించారు. ఈ సందర్భంలో లీలావతిని చిత్తూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా ఎంపిక చేసినట్లు ప్రకటించారు. తాజా నియామకంపై దామా లీలావతి మీడియాతో మాట్లాడుతూ తాను టీడీపీ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేశానని అందులో భాగంగానే తనకు అత్యంత క్రియాశీలకమైన నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాధ్యతలు ఇచ్చారన్నారు. మరింత స్ఫూర్తిగా తీసుకొని శక్తివంతంగా మహిళలను పార్టీ కార్యకలాపాల్లో భాగస్వాములు చేస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందేలా కృషి చేస్తానని తెలిపారు. తనకు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలుగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్, నారా భువనేశ్వరి జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళలకు తెలుగుదేశం పార్టీలో అధిక ప్రాధాన్యత ఇస్తున్న కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం ఆధ్వర్యంలో టైలరింగ్ అండ్ ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు టీచర్స్ డే సందర్భంగా సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని స్వయం ఉపాధితో ఆర్థిక పరిపుష్టి సాధించాలని ఈ సందర్భంగా తెలియజేశారు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు సంస్థ అధ్యక్షులు బాలాజీ, సంస్థ సభ్యులు అనిల్ కుమార్ కోలా సంగీతారావు విజయలక్ష్మి వరలక్ష్మి ప్రసాద్ మునిరత్నం నాయుడు చెంచయ్య రమణరెడ్డి వంశి యాదవ్ హమీద్ జానకి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు సన్మానం చేసిన కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజున ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు



బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఆ మహానుభావునికి నివాళులు అర్పించి ఉపాధ్యాయులు వెంకట కృష్ణయ్య, ఈగల వెంకట రమణ, రవిబాబు, సురేంద్ర, రమేష్ గార్లకు ఘన సన్మానం చేసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగనది. ఈ సందర్భంగా కోలా ఆనంద్‌లి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుని నుంచి ఈ దేశ రాష్ట్రపతి వరకు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని, ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం రెడ్డి, మునీంద్ర, జయచంద్ర రెడ్డి, రమేష్, సుబ్బు, శర్మ , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, పట్టణ మాజీ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, సీనియర్లు ఇమిడిసెట్టి మోహన్ రావు, కోనేటి అయ్యప్ప, నరేంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శిలు చందు రాయల్, సిద్దు రాయల్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు సజ్జ హరీష్, పట్టణ యువ మోర్చా అధ్యక్షులు తానికొండ్ల భరత్ నాయుడు, చోటు, తులసి, కుమార్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గిరిధర్ సాయి, మారి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ పురంలో ఘనంగా గురుపూజోత్సవం



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం గురుపూజోత్సవం ఎంఈఓ లు అరుణాచలం రెడ్డి సబర్మతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన దీనావతి, కె శివకుమార్, హేమలతను ఘనంగా ఉపాధ్యాయులందరూ సన్మానించడం జరిగింది అదేవిధంగా గురుపూజోత్సవం సందర్భంగా ఎంపీఎస్ (మోడల్ ప్రైమరీ స్కూల్) అయినటువంటి కొత్తపల్లి మిట్ట పుల్లూరు గుండాలపల్లి స్కూళ్లను బెస్ట్ స్కూల్‌గా ఎంపిక చేసినట్లు ఎంఈఓ తెలిపారు అదేవిధంగా మండలంలోని అన్ని స్కూల్లో విద్యార్థులకు ఆట పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్ర పాపయ్య వేణు హరిబాబు బొబ్బిలి బాబు రాఘవులు నాయుడు సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల వ్యాధులపై అవగాహన



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఎం.డి పుత్తూరు పశు వైద్య కేంద్రం ఆధ్వర్యంలో ఎం.డి పుత్తూరు, చెల్లూరు గ్రామాలలో పశువులలో వివిధ రకాలు వ్యాధులు టీకాలు ఆవశ్యకత గురించి రైతులకు అవగాహన తరగతులు నిర్వహించారు. కార్యక్రమాల్లో పశు వైద్యాధికారిని డాక్టర్ శిల్పారెడ్డి పశువులలో వివిధ రకాల సీజన్లలో వచ్చే వ్యాధులు గురించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన టీకాలు గురించి వివరించారు. కార్యక్రమంలో రైతులు ఆత్మ ఏటీఎం భార్గవి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పవన్ కుమార్ ,చంద్రశేఖర్, వాణి పాల్గొన్నారు.

## విద్యార్థులకు అండగా ఎమ్మెల్యే గురుజాల



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న బెస్ట్ అవైలబుల్ స్కీమ్ విద్యార్థులకు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అండగా నిలిచారు. గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు సాయంత్రం ఎమ్మెల్యేని కలిసి తమ సమస్యను వివరించగా స్పందించిన ఎమ్మెల్యే ప్రతి విద్యార్థికి రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే సాయంపై విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





**కుప్పం, మేజర్‌న్యూస్:** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కుప్పం పిఇఎస్ హాల్‌లో కడ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీకాంత్ పాల్గొనగా, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, రెస్కో చైర్మన్ ప్రతాప్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్‌కుమార్ స్థానిక పార్టీ నాయకులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమై, విద్యార్థులు భరతనాట్యం, ఫోక్ డాన్స్ ప్రదర్శనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించి, వారి సేవలను గుర్తించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, "సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే గురువుల కృషి ఎప్పటికీ మరువలేనిది. ఉపాధ్యాయులు సమాజానికి ప్రేరణ, విద్యార్థులకు మార్గదర్శకులు" అని పేర్కొన్నారు. ఈ వేడుకలో కడ సలహా కమిటీ సభ్యులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి పీఠంలో మహాగణపతి హోమం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయలచెరువు గ్రామంలో వెలసియున్న శ్రీ శక్తిపీఠం నందు శుక్రవారం శ్రీ గణపతి నవరాత్రులలో చివరి రోజు, కుర్తాళం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి వారి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ మహాస్వామి ఆధ్వర్యంలో లక్ష మోదకాలతో మహాగణపతి హోమం పూర్తి అయినది. 108 రకముల విశిష్ట ద్రవ్యములతో మహాపూర్ణాహుతి నిర్వహించారు. పరమ పూజ్యశ్రీ మాతాజీ వారు భక్తులకు మంత్రోపదేశం చేశారు. సుమారు 3,000 మంది భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం ఆలయ వ్యవస్థాపకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాణిపాకంలో ఘనంగా ధ్వజావరోహణం

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో ఈనెల 27 వతే ది బుధవారం నుంచి వైభవంగా జరుగుతున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ధ్వజావ రోహణం, వదయత్తు ఉత్సవం, ఏకాంత సేవా అత్యంత వైభవపితంగా జరిగాయి. ఉదయం స్వామివారి ఆలయం లో త్రిశూలాన్ని సిద్ధి బుద్ధి సమేత శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవమూర్తులను కాణిపాకం గ్రామం మాడవీధులు గుండా ఊ రేగించారు. ఈమేరకు ఆలయ ఈవో ఆధ్వర్యంలో వేదపండితులు మంత్రఘోష నడుమ





త్రిశూలాన్ని అభిషేకించారు. అనంతరం స్వామివారి పుష్కరిణిలో వందనం చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో పెంచలకిషోర్ ఎఈవోలు రవీంద్ర బాబు, హరి మాధవరెడ్డి, ఎస్వీ కృష్ణా రెడ్డి, ప్రసాద్, ధనపాల్,సూపర్ డెంట్లు వాసు, కోదండపాణి,టెంపుల్ ఇన్ స్పెక్టర్‌లు బాలాజీ నాయుడు, చిట్టి బాబులతో పాటు ఆలయ ప్రధాన అర్చకులు ఎన్.సోమశేఖర్,సహక అర్చకులు ధర్మేశ్వర్ గురుకుల్, శివకుమార్, రాఘవేంద్ర, బాలసుబ్ర మణ్యం, ఉన్నికృష్ణ, రవి వేదపండితులు, ఉభయదార్లు, వివిధ సూధురా ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు



పాల్గొని కొలకొలంగా వసంతాలు చల్లుకోని అంగ రంగ వైభవంగా ఆనందోత్సవాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామంలో నవసందిబలి ఇచ్చి సంధి బలహార పూజలు నిర్వహించారు. అనంతరం అస్టదిక్పాలకులు బ్రహ్మ విష్ణు, మహేశ్వర ముక్కోటి దేవతలను ధ్వజస్థంభం వద్దకు ఆహ్వానించి ధ్వజస్థంభానికి నవకలశ అభిషేకం నిర్వహి ంచారు. తరువాత బ్రహ్మోత్సవాల అంకార్పణ రోజు ఏర్పాటు చేసిన పూర్ణ కళాశాలతోస్వామి వారిని అభిషే కించి, ధూప దీప నైవేద్యాలను సమర్పించి ధ్వజ స్థంభం పై ఉన్న పటాన్ని శాస్త్రోక్తంగా అవరోహణం చేశారు. అనంతరం ఆలయ వరుస ఉభయదార్లు అయిన. కాకర్ల వారిపల్లి గ్రామానికి చెందిన గాలి ఉమాపతి నాయుడు జ్ఞాపకార్ధం వారి కుమార్తి యం.సుజాత ఉభయదార్లు గా వ్యవహరించి వదయత్తు ఉత్సవం ఘనంగా నిర్వ హించారు. స్వామివారిని అభిషేకించి ఉత్సవ మూర్తులకు గ్రామోత్సవం నిర్వహించి ఆలయంలో ఉంచారు. ఉత్సవ మూర్తులకు అనివేటి మండపంలో అభిషేకం నిర్వహించి వడమాల వేడి ధూప దీప నైవేద్యమును సమర్పించారు. ఈఉత్సవానికి కాణిపాకం గ్రామానికి చెందిన సోమశేఖర్ రెడ్డి వారి జ్ఞాపకార్ధం వారి కుమారులు ఉభయదార్లుగా వ్యవహరించారు. ఉభయదార్ల తరువాత భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలు పంచామృతం పంచిపెట్టారు. ఉభయదార్లు గర్భాలయం, అంత్రాలయం, అర్ధమండపం, ఆణి వేటి మండపం, సుభద్ర మండపం వంటి ప్రదేశాలలో వివిధారకాల పరిమిళ విదేశ పుష్పాలతో, మామిడి తోరణాలతో, అరటి బొద్దెలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.



## వరసిద్ధునికి టీటీడీ పట్టు వస్త్రాలు సమర్పణ

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం తిరు కళ్యాణం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుమల తయపున స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించిన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్.నాయుడు (రాజగోపాల్ నాయుడు) కుటుంబ సమేతంగా దేవస్థానం అతిథిగృహం నుండిమంగళ వాయిద్యాల నడుమ ఆలయానికి విచ్చేసి సుభద్ర మండపం దగ్గర పరివాటం కట్టుకొని స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈసందర్భంగా జస్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ లోకనాథం ,కాణిపాకం దేవస్థానం ఏఈఓలు రవీంద్రబాబు, ధనపాల్, సూపర్డెంట్లు కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, మాజీ చైర్మన్ మణి నాయుడు, వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్ పో ప్రారంభం

### క్రెడాయ్‌కి అన్ని విధాలుగా సహకారాలు అందిస్తాం : ఎమ్మెల్యేలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నాణ్యమైన క్వాలిటీతో నిర్మాణలు చేపడుతున్న క్రెడాయ్‌కి ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహాయ సహకారాలుఅందిస్తామని ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, గాలి భాను ప్రకాష్ స్పష్టం చేశారు. క్రెడాయ్ తిరుపతి చాప్టర్ ఆధ్వర్యంలో డిబిఆర్ రోడ్డులోని శ్రీకన్వెన్షన్ హాలులో ఏర్పాటుచేసిన మూడు రోజుల క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో ప్రదర్శనను శుక్రవారం ఘనంగా ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగిరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, డిప్యూటీ మేయర్ ఆర్‌సి.మునికృష్ణ పాల్గొని పూజ కార్యక్ర మాలు చేపట్టి ఎక్స్‌పో ప్రదర్శనను ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆరణి మాట్లాడుతూ ప్రజలు తమ ఆశలకు అనుగుణంగా అద్భుత డిజైన్లతో సొంతింటి కల నెరవేర్చుకునే దశగా నిర్మాణ రంగానికి చెందిన రకాల ఆధునాతన పరికరాలను అందుబాటులోకి తేవడం సంతోషకరమన్నారు. నగిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు మారుతున్న కాలానికి అను గుణంగా నిర్మాణ రంగంలో నూతన విధానాలు, ఆధునిక టెక్నాలజీతో ప్రాపర్టీ షోను క్రెడాయ్ ప్రతినిదులు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారా లు అందిస్తామని, బిల్డర్స్‌కు సిమెంటు, స్టీలు తర్వాత గృహ సంబంధించిన వాటిపై జీఎస్టీ కూడా తగ్గించిందని గుర్తు చేశారు. అనంతరం వివిధ విభాగాలకు సంబంధించి ఏర్పాటుచేసిన స్టాల్స్ సందర్శించి ఒక వేదికపై బిల్డర్స్, రియల్ ఎస్టేట్ రియల్ ఎస్టేట్ ప్లాట్స్, గృహ నిర్మాణానికి సంబందించి తీసుకొచ్చిన క్రెడాయ్ ప్రతినిధులు చైర్మన్ గోపీనాథ్, ప్రెసిడెంట్ రాంప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఏ.రాజ శేఖర్ బాబు, సెక్రటరీ నరసింహారెడ్డి, ట్రెజరర్ హరికృష్ణను అభినందించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వని యోగం చేసుకోవాలని కోరారు. క్రెడాయ్ చైర్మన్ కె.గోపినాథ్, అధ్యక్షుడు రాంప్రసాద్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా గత ప్రతి ఏటా ప్రాపర్టీ ఎక్స్ఫో చేపడుతూ తద్వారా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం శ్రీకన్వెన్షన్ హాల్లో చేపట్టిన ఈ ప్రాపర్టీ ఎక్స్పో శని, ఆదివారం రెండు రోజుల పాటు ప్రతి రోజు ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ కంపెనీల ద్వారా అత్యాధునిక నిర్మాణ రంగానికి చెందిన అన్ని రకాల ఉత్పతు లతో పాటు రుణ సౌకర్యం కల్పిస్తూ ఒకే వేదిక ద్వారా సుమారు 60 స్టాల్స్ ప్రదర్శిస్తున్నామని తెలిపారు. ఈ ప్రదర్శనను ప్రజలందరూ తిల కించి సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ సమా వేశంలో క్రెడాయ్ కోశాధికారి కె.హరికృష్ణ, ఉపాధ్యక్షుడు రాజేష్ బాబు, కార్యదర్శి పి.నరసింహులు, సహాయ కార్యదర్శి పి.శ్రీనాథ్ రెడ్డి, ఎస్బీఐ బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.





## పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్ఠ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో పవిత్రోత్సవాలలో భాగంగా శుక్రవారం శాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్ట నిర్వ హించారు. ఇందులో భాగంగా మొదటిరోజు శ్రీ పద్మా వతి అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఉత్స వర్లను ఆలయం నుండి యాగశాలకు వేంచేపు చేశారు. ఉదయం 9 నుండి 11.30 గంటల వరకు ద్వారతోరణ ధ్వజకుంభ ఆవాహనం, చక్రాది మండలపూజ, చతుష్టా నార్చన, అగ్నిప్రతిష్ట, పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. మధ్యాహ్నం 3 నుండి 4 గంటల వరకు శ్రీకృష్ణస్వామి మండపంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరు మంజనం నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, కొబ్బనీళ్లతో, వివిధ రకాల ఫలాల తో అభిషేకం చేశారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరు గనున్నాయి. 6వ తేదీ శనివారం రెండోవ రోజు పవిత్ర సమర్పణ జరుగనుంది. ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు సభ్యులు జంగా కృష్ణ మూర్తి, శాంతా రామ్, ఆలయ డెప్యూటీ ఈఓ హరీంద్ర నాథ్, ఏఈవో దేవరాజులు, అర్చకులు బాబుస్వామి, పలువురు అర్చకులు, సూపరింటెండెంట్ రమేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.







## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

**గంగాధర నెల్లూరు నియోజకవర్గం :**
1.గంగాధర నెల్లూరు

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |
|---|---|

## ధర్మరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు తో కూడిన అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో పూజలు



కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో వైభవంగా పూజ నిర్వహించారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకుని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి జగదీష్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మీలాద్ ఉన్ నబీ వేడుకలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం పట్టణం లో ఉన్న జామియా మస్జిద్ లో ఈరోజు మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మీలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవితం గడపాలని అల్లాహ్ ను వేడుకోవడం జరిగింది ఇమామ్ గారు దువా చేస్తూ ముస్లిం లందరూ సోదర భావంతో మెలగాలని ప్రవక్త చూపించిన సన్మార్గాన్ని జీవితంలో ఆచరించాలని తెలిపినారు. అనంతరం పెద్ద ఎత్తున నిర్వాహకులు మధ్యాహ్నం మసీదు వద్ద అన్నదానం నిర్వహించారు.

## పెద్దపంజాణిలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మహమ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్ ఉన్ నబీని శుక్రవారం పెద్దపంజాణి మండలంలో ఘనంగా జరుపుకున్నారు. వ్యవహారిక అరబిక్‌లో ఈ పండుగను ఇస్లామిక్ క్యాలెండర్‌లో మూడవ నెల రబీ అల్ అవ్వల్ సందర్భంగా ముస్లింలు జరుపుకుంటారు. ఈ సందర్భంగా కొత్త బట్టలు ధరించి, ప్రార్థనలు చేసి, శుభాకాంక్షలు తెలుపుకొంటూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పెద్దపంజాణిలో ఊరేగింపు నిర్వహించారు.

## నారాయణరెడ్డి, సతీష్‌లకు సత్కారం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులు ఎంతో ఓర్పుతో వ్యాయామ పాఠాలు చెబుతూ..ఎంతోమంది విద్యార్థులకు శారీరక దృఢత్వం పెంచి, వారిని మానసికంగా బలంగా ఉంచడానికి నిరంతరం కృషి చేసిన యస్వీఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషుల) వ్యాయామ అధ్యాపకుడు సత్యనారాయణ రెడ్డి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్యనారాయణ రెడ్డి, సతీష్ కి పలువురు క్రీడాకారులు దుశ్శాలువాతో సత్కరించారు. ఉన్నత స్థాయిలో నిలిపే ప్రతి గురువు దైవంతో సమానం. మన సమాజంలో గురువుకు విశిష్ట స్థానం ఉంది. తల్లిదండ్రులు తర్వాత గురువును పూజిస్తాం. ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా దేశానికి వారు చేసిన సేవలను స్మరించుకుంటూ గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాజుల భగత్, వర్మ, క్రాంతి, కన్నప్ప, అరుణ్, అలీ, విజయ్ తదితర క్రీడాకారులు పలువురు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా రుద్రయ్య



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా తొట్టంబేడు మండలం చిట్టత్తూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పృధ్వి రుద్రయ్యని జిల్లా విద్యాశాఖ ఎంపిక చేసింది. వారు కారిపాకం గ్రామం వరదయ్యపాలెం మండలం నందు 01-06-1975 న జన్మించారు. 1998 డీఎస్సీ లో ఎస్ జి టి గా సెలెక్ట్ కావడం జరిగింది. రెండు సంవత్సరముల పాటు వీకోట మండలం, మరో రెండు సంవత్సరాలు సత్యవేడు మండలంలో పనిచేసి 01 -11-2002 న ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులుగా పదోన్నతి పొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీరకుప్పం, నాగలాపురం మండలం నందు 8 విద్యా సంవత్సరం 23-07-2009 నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుచ్చినాయుడు కండ్రిక నందు 8 విద్యా సంవత్సరాలు, 27 -08-2017 నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరదయ్యపాలెంలో 8 విద్యా సంవత్సరాలు పనిచేసి, బదిలీపై 09 -06-2025 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్టత్తూరు, తొట్టంపేట మండలం ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులుగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. వారు పలు మార్లు విద్యా కార్యక్రమాలలో జిల్లా, రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. విద్యార్థులకు క్లిష్టమైన భౌతిక రసాయనశాస్త్ర అంశాలను ప్రయోగాల ద్వారా బోధించడంలో సిద్ధహస్తులు. సైన్స్ ఫెయర్స్, ఇన్స్ పైర్ ఎగ్జిబిషన్ లలో విద్యార్థులు జిల్లా, రాష్ట్ర సాయిలు పాల్గొని రాణించేటట్లు వారిని తీర్చిదిద్దారు. ఎన్ ఎం ఎం ఎస్ లాంటి పోటీ పరీక్షలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి స్కాలర్షిప్ వచ్చేవిధంగా తీర్చి దిద్దారు. అనేక సైన్స్ కార్యక్రమాలు నిర్విఘ్నంగా, నిరాటంకంగా నిర్వహించడంలో సిద్ధహస్తులు. వారి సేవలను గుర్తించిన జిల్లా విద్యాశాఖ వారికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందించడం హర్షణీయం అనే తెలిపారు.

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాణ కర్తలు : తెలుగుదేశం నేత డా.యం.ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులు పాఠాలతో పాటు, విద్యార్థులకు నైతిక విలువలు, క్రమశిక్షణ నేర్పించడం ద్వారా ఆదర్శవంతమైన, ఉత్తమ సమాజాన్ని నిర్మించే ఉపాధ్యాయులే అసలైన సమాజ నిర్మాణ కర్తలు అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక శ్రీశుకబ్రహ్మాశ్రమంలో యోగా శిక్షణా కేంద్రంలో ప్రధాన శిక్షకుడిగా నిరుపమానమైన సేవ చేస్తున్న ఆచార్య శ్రీ మార్కండేయ గురూజీని దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి,వారి ఆశీస్సులు పొందడం జరిగింది. యోగా సాధన యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తూ, వారిలో చైతన్యాన్ని తీసుకొచ్చి, లాభాపేక్ష లేకుండా ఎంతోమంది ఔత్సాహికులకు యోగసాధన లో మెళకువలు నేర్పిస్తున్న ఆచార్య మార్కండేయ గురూజీ వారి శిక్షక బృందాన్ని అభినందిస్తూ, వారికి చిరు సత్కారం చేశారు. స్వాతంత్రోద్యమ సమయంలో డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ తన బోధనల ద్వారా, తన ప్రసంగాల ద్వారా లక్షలాది మంది భారతీయులను విద్యాధికులను చేసి, పరిపాలనా విభాగంలో ఆంగ్లేయుల ఆధిపత్యాన్ని అణిచి తద్వారా మన భారతీయ విద్యావంతులు పాలనలో కీలక పాత్ర పోషించారని, స్వాతంత్ర్య సాధనకు ఇది కూడా ఒక మంచి ఆలోచనగా సర్వేపల్లి సేవలను గుర్తు చేసుకున్నారు. విద్యావంతులైన పౌరులను తయారుచేయడం ద్వారా సమాజం అభివృద్ధి చెందడానికి ఉపాధ్యాయులు దోహదపడతారు. కాబట్టి, విద్యార్థుల మేధస్సును, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్ది, వారిని మంచి పౌరులుగా తయారుచేసే ఉపాధ్యాయులు, సమాజ నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారనే విషయాన్ని సర్వేపల్లి తన చేతలతో నిరూపించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పురపాలక సంఘం, 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరె, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి, తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, ప్రొఫెషనల్ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు గాజుల భగత్, కృష్ణమూర్తి, సంజాకుల వంశీకృష్ణ, భాస్కర్ నాయుడు, సుబ్రహ్మణ్యం రెడ్డి, డా.ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటరమణ, డిల్లీ బాబు, భాస్కర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ షేక్ నష్యమూన్‌కు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ప్రశంసలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** గురువులు దినోత్సవం సందర్భంగా డాక్టర్ షేక్ నసీమున్ కు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు రావడం అభినందనీయమని తల్లిదండ్రులు, సన్నిహితులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి పట్టణం సీనియర్ పాత్రికేయులు ఎస్ రహమతుల్లా, సాజిద దంపతులు కుమార్తె డాక్టర్ షేక్ నసీమున్ దంత వైద్య కళాశాలలో అధ్యాపకురాలుగా దంత వైద్యురాలుగా పనిచేస్తూ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ప్రశంస పత్రం అందుకోవడం అభినందనీయమని, సిబ్బంది కళాశాల యాజమాన్యం అభినందించారు. గురువులు దినోత్సవ సందర్భంగా శుక్రవారం కళాశాల ఆవరణంలో కళాశాల చైర్మన్ ఫౌండర్ ఎం ఎన్ రాజు చేతుల మీదుగా అరుదైన అవార్డున అందుకోవడం అభినందనీయమన్నారు. కృషి పట్టుదల, ఉంటే ఉన్నతమైన చదువులు చదివి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునని ప్రముఖులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేరళ సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నామే ఓనం పండుగ

**- కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా.ఎన్.సునీల్ రాజ్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కేరళ సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నామే ఓనం పండుగ అని కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా.ఎన్ .సునీల్ రాజ్ పేర్కొన్నారు.కుప్పం నర్సింగ్ కాలేజీలో ఓనం పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా.ఎన్.సునీల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఓనం, దక్షిణ భారతదేశ రాష్ట్రమైన కేరళలో అతిపెద్ద పండుగ అని , కేరళ ప్రజలు 10 రోజుల పాటు ఆనందంతో చేసుకునే ఓ అద్భు తమైన పండుగ అని, ఇది రాజు మహాబలి విజయంతో స్వదేశానికి రావడాన్ని సూచిస్తుంది అని తెలిపారు.కుప్పం నర్సింగ్ కాలేజీ విద్యార్థులు ఓనం సంబరాలను జరుపుకోవడం ఆనందంగా ఉన్నదని తెలిపారు.ఈ ఓనం పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో నూతనమయిన సంతోషాన్ని వెలుగును ఆనందాన్ని నింపాలని ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, కవాతులు నిర్వహించారు.పువ్వులను ఉపయోగించి ఎంతో అద్భుతంగా విద్యార్థులు ముగ్గులను కాలేజీ ప్రాంగణంలో వేశారు. ఇది ఎంతగానో అందరిని ఆకొట్టుకొన్నది. ఈ సందర్భంగా నిర్వహించిన కేరళ సాంప్రదాయ సాంస్కృతిక పోటీలలో గెలిపొందిన విద్యార్థినిలకు బహుమతులు ప్రదానం చేసారు .ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ విమల జోసఫ్, కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా ఎస్ .సుధాకర బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## పేదలకు అన్నదానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జగత్ ప్రవక్త హజ్రత్ మొహమ్మద్ జయంతి రోజైన శుక్రవారం మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని దిన్-ఏ- మిలాద్ తహరిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రభుత్వ ఖాజీ సయ్యద్ షఫ్ మహ్మద్ ఖాద్రి ఆధ్వర్యంలో కృష్ణాపురం ఠాణా వద్ద పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి వైఎస్‌ఆర్సిపి తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ రెడ్డి హాజరై పేదలకు అన్నదానం చేశారు. ఆయన మాట్లాడుతూ చెడును విడనాడి మానవులు సన్మార్గంలో నడిపించే దిశగా ధర్మబోధనలు చేసిన మహనీయుడు ప్రవక్త అని, ఆయన ధర్మసూత్రాలను ఆచరించి అందరూ సమైక్యతతో, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సర్వమానకులకు శాంతి జరగాలని కోరని ప్రవక్త జయంతి రోజున ముస్లింలు పేదలకు అన్నదానం చేసి వారి సేవ వివృత్తిని చాటడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రభుత్వ ఖాజీ సయ్యద్ షఫీ మహ్మద్ ఖాద్రీ మాట్లాడుతూ మానవుల సంక్షేమం కోసం ధర్మ బోధనలు అందించిన ప్రవక్త సిద్ధాంతాలను ఆచరిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ సమాజ శ్రేయస్సు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రవక్త జయంతిని పురస్కరించుకొని గత 20 ఏళ్లుగా క్రమం తప్పకుండా పేదలకు పెద్ద ఎత్తున అన్నదానం చేస్తూ మతసామరస్యతను చాటుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పొన్నాల చంద్ర, సాకం ప్రభాకర్, ఎం వి ఎస్ మనీ, చోటాబాయ్, ఇమ్రాన్, పసుపులేటి సురేష్, ముస్లిం జేఏసీ ముత్తుజా, మాలిక్, నిషార్ అహ్మద్, సయ్యద్ తహి ఖాద్రి, ఉస్మాన్ ఖాద్రి, మొహిద్దిన్ భాష, షాకేద్ ఖాద్రి, షేక్ ఇస్మాయిల్, మీర్జా సాహెబ్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# శెట్టిపల్లి భూ సమస్యలకు పరిష్కారం..







**- తొందరలోనే లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ : జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంటేశ్వర్**
**- దశాబ్దాల సమస్యను పరిష్కరించిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు.. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**
**- లబ్ధిదారులకి రెండు సెంట్లు చొప్పున సకల సౌకర్యాలతో లేఔట్ నిర్మించి త్వరలోనే అందజేస్తాం**
**- తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** సుదీర్ఘకాలంగా ఉన్నటువంటి శెట్టిపల్లి భూముల సమస్యను నేటితో పరిష్కారమైందని రాజకీయ పరిపాలనాపరమైన సహకారంతో సాధ్యపడిందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం శెట్టిపల్లె భూ సమస్యల పరిష్కారంపై కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తిరుపతి ఎం.ఎల్.ఏ ఆరణి శ్రీనివాసులు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, తిరుపతి మునిసిపల్ కమిషనర్ మౌర్య తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్,జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2019లో అప్పుడున్న కలెక్టర్లు అధికారులతో చర్చించి శెట్టిపల్ల సమస్యను ల్యాండ్ పూలింగ్ పద్ధతిన పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. శెట్టిపల్లి లో ఉన్న హౌస్ హోల్డ్ ఓనర్స్ కి 50: 50 రేషియోలో , అగ్రికల్చర్ ల్యాండ్ ఓనర్స్ కి 30:70 రేషియోలో హక్కులు కల్పించడం జరుగుతుందన్నారు. తుడా కి 65 ఎకరాలు, ప్రభుత్వనికి 90 ఎకరాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఇంటర్నల్ రోడ్స్, మాస్టర్ ప్లాన్ రోడ్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం, త్రాగు నీరు,ఎలక్ట్రిసిటీ, పార్కుల కోసం కూడా స్థలం కేటాయించడం జరిగిందని అన్నారు. జీవో వస్తుందని ముందస్తు గా ఉహించి తుడా చైర్మన్ మేము అందరం అనేక సార్లు చర్చించి అనంతరం లేఅవుట్ వేయడానికి ఒక కొలిక్కి తీసుకొచ్చామని అన్నారు. తుడా 200 కోట్లు పెట్టుబడిపెట్టి ఇన్ఫ్రాస్ట్రక్చర్ అంతా కూడా 225 ఎకరాల్లో ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి 90 ఎకరాల్లో హై క్లాస్, వరల్డ్ క్లాసు ఇన్ఫ్రాస్ట్రక్చర్ టూరిజం కి ఇతరత్రా ప్రధాన ప్రాజెక్టులకు తీసుకొచ్చి తద్వారా భూముల విలువ పెరిగే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సెప్టెంబర్ లో శెట్టిపల్లె భూములను పరిశీలించి ప్రజలను కలిసి అతి త్వరలో పరిష్కరించాలని తమకు సూచించారని వారి సూచనలను దృష్టిలో పెట్టుకుని ముందుకెళతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్ పాలసీ ప్రకారం అర్బన్ ప్రాంతంలో రెండు సెంట్లు ఇస్తున్నామని, శెట్టిపల్లి వారికి ఒకటిన్నర సెంట్ ఇస్తే అన్యాయం జరుగుతుంది కనుక వారికి కూడా రెండు సెంట్లు ఇచ్చే విధంగా ప్రజా ప్రతినిధులకు తెలుపగా, ముఖ్యమంత్రి కూడా రెండు సెంట్లు ఇవ్వాలని ఆదేశించడంతో గత నవంబర్ లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శెట్టిపల్లి వాసులను కలిసి అతి త్వరలోనే సమస్యను పరిష్కారం చేస్తామని ప్రజలకు తెలపడం జరిగిందని అందులో భాగంగానే సమస్యను పరిష్కరించే విధంగా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని అన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు కృషి చేశారని, ఆయన చేసిన కృషి ఫలితంగా కూడా త్వరగా శెట్టిపల్లి సమస్య పరిష్కారం అయిందని అన్నారు. అదేవిధంగా రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ సహాయ సహకారాలు అందించారని తెలిపారు. సుమారు 1300 పైచిలకు మందికి రెండు సెంట్లు స్థలం వచ్చే అవకాశం ఉందని. మిగిలిన వారికి కూడా రెండు సెంట్లు కేటాయిస్తామని అన్నారు. 2500 మంది కుటుంబాలు దీని ద్వారా లబ్ధి పొందుతారని తెలిపారు. ప్రస్తుతం శెట్టిపల్లి లో స్క్వేర్ యార్డ్ కి 20000 మార్కెట్ ధర పలుకుతోందని 225 ఎకరాలకి 2000 కోట్లు ప్రాపర్టీకి రిజిస్ట్రేషన్ కి చర్యలు చేపడుతున్నామని అన్నారు. నిన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ సమావేశంలో శెట్టిపల్లి సమస్య పరిష్కరించామని రెండు రోజుల్లో జీవో వచ్చే అవకాశం ఉందని అన్నారు. మొదట తుడా కు కేటాయించిన 65 ఎకరాల్లో ఇన్ఫ్రాస్ట్రక్చర్ పనులన్నీ మొదలుపెట్టి తర్వాత 30 నుండి 40 రోజులలో అక్టోబర్ 15 కల్లా పనులు పూర్తి చేసుకొని రెవెన్యూ, జిల్లా ఇన్చార్జి మంత్రుల సమక్షంలో త్వరలో పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు . శెట్టిపల్లె భూ సమస్య పరిష్కారంలో శెట్టిపల్లి వాసుల శ్రమ కూడా ఎంతో ఉందని అన్నారు. ఒక మోడల్ టౌన్షిప్ ను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారని అన్నారు. తిరుపతి శాసనసభ్యులు మాట్లాడుతూ... శెట్టిపల్లె వాసులు ఐదు దశాబ్దాల కలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు నెరవేర్చారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు భూ సమస్యను నేరుగా ప్రజల నుంచే తెలుసుకునేందుకు శెట్టిపల్లిని గతంలో సందర్శించడం జరిగిందని ఆయన చెప్పారు. సుమారు 2400 మంది భూ యజమానులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వ నిర్ణయంతో లబ్ది చేకూరిందని ఆయన తెలిపారు. దీంతో శెట్టిపల్లి వాసులకు దసరా ముందే వచ్చినట్లయిందని ఆయన చెప్పారు. ల్యాండ్ పూలింగ్ విధానంతో నాలుగు సెంట్లు భూమి కలిగిన సుమారు పదిహేడు వందల మందికి రెండు సెంట్లు భూమి కేటాయించాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించడం సంతోషకరమని ఆయన తెలిపారు. ప్లాట్ యజమానులకు, రైతులకు వారికి కేటాయించిన నిష్పత్తిలో భూ కేటాయింపులు జరుగుతాయని ఆయన చెప్పారు. తుడా కు కేటాయించిన 65 ఎకరాల్లో లే అవుట్ లు నిర్మించి శెట్టిపల్లిని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. గత ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో తుడా నుంచి మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోకి శెట్టిపల్లిని మార్చి భూములు కొట్టేయాలని ఆ పార్టీ నాయకులు ప్రయత్నించారని ఆయన ఆరోపించారు. కానీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం శెట్టిపల్లి భూ సమస్యను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించిందనీ చెప్పారు. మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. శెట్టిపల్లి గ్రామ ప్రజలకు అన్ని వసతులతో కూడిన లేఔట్ ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వారికి అన్ని సౌకర్యాలతో కలిపి ఇళ్ల పట్టాలను త్వరలోనే మంజూరు చేస్తామని అన్నారు. తుడా చైర్మన్ మాట్లాడుతూ .. శెట్టిపల్లి అనునది అన్ సెటిల్డ్ ఇనామ్ ఎస్టేట్ విలేజ్. ఈ విలేజ్ సెటిల్మెంటు 1979 నుంచి పెండింగ్లో ఉంది. శెట్టిపల్లి గ్రామంలో ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని భూముల విషయంలో గత వైసీపీ ప్రభుత్వం దానిపైన ఎటువంటి చర్యలు తీసుకోకుండా వదిలేయడం జరిగింది. ఎందరో ఫ్లాట్స్ కొనుగోలుదారులకు, రైతులకు ఆవేదన మిగిల్చిందని విమర్శించారు. ఈ శెట్టిపల్లి భూముల సమస్యల పరిష్కరించాలని దృఢ సంకల్పంతో తాను తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు ఆ భూముల్లో పర్యటించి సమస్యను పూర్తిగా తెలుసుకోవడం జరిగిందన్నారు. తాను అప్పుడే రైతులకు ఫ్లాట్స్ కొనుగోలుదారులకు ఈ సమస్యను మూడు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చాను. ఇచ్చిన మాట ప్రకారం గత రెండు రోజులుగా విజయవాడలోనే వుండి క్యాబినెట్ సమావేశం అజెండాలో శెట్టిపల్లి అంశం లేదని తెలుసుకొని తాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో చర్చించి శెట్టిపల్లి భూ సమస్యను అదనపు అజెండాలో చేర్చడం జరిగిందని వివరించారు సుమారు 227 ఎకరాల భూమిని లబ్దిదారులకు ఇచ్చి లేఔట్ లు వేసి డ్రైనేజీ, రోడ్లు, త్రాగునీరు, కరెంటు సౌకర్యం అభివృద్ధి చేస్తామన్నారు. 2019లో జీవో నెంబర్ 60 ప్రకారం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, తుడా వైస్ చైర్మన్, ఆర్డిఓ, తహసిల్దార్, తో కమిటీ వేశారు. ఈ కమిటీ నివేదిక ద్వారా జీవో నెంబర్173 ను రెవెన్యూ యక్ట్ ప్రకారం 2019 జారీ చేశారు. ఈ జీవో ప్రకారం హౌస్ ఫ్లాట్స్ దారులకు50శాతం, గవర్నమెంట్ కు 50 శాతం,రైతులకు 30% గవర్నమెంట్ కు 70% ప్రకారం నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. హౌస్ ఫ్లాట్స్ దారులు 2320 మంది. వ్యవసా రైతులు 248 మందిగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ భూముల్లో తుడాకు 65 ఎకరాలు కేటాయించడం జరిగింది. దీని ద్వారా సమకూరు ఆదాయంతో లబ్ధిదారులకు ఇవ్వవలసిన 227 ఎకరాలను అభివృద్ధి చేసి అతి త్వరలో లబ్ధిదారులకు ఫ్లాట్లను అందజేసి వారి ముఖాలలో చిరునవ్వున చూస్తామని చేశారు.

## ఎస్వీ వైద్య కళాశాలవైద్య ఉపాధ్యాయులకు సన్మానం

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఎస్వీ వైద్య కళాశాల , ప్రసూతి విభాగం , తిరుపతి అబ్సటేట్రిక్స్ గైనకాలజీ సొసైటి వారి ఆధ్వర్యంలో డాక్టర్ సునీత సుబ్రహ్మణ్యం గోల్డ్ మెడల్ ఒరేషన్ ఎస్ వి యం సి పూర్వ వైద్య విద్యార్థుల అసోసియేషన్ బిల్డింగ్ లో జరిగింది. ముఖ్య అతిథి గా విచ్చేసిన డాక్టర్ మంజుల అనగాని కి బంగారు పతకం బహుకరించారు. ఈ సందర్బంగా డాక్టర్ మంజుల అనగాని మాట్లాడుతూ స్టమ్ సెల్ థెరపీ వలన నూతనంగా ఆధునిక వైద్యం తో వివిధ గైనకాలజీ సమస్యలకు ఉపయోగం ఉంటుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రసూతి వైద్యశాల సూపరిటెండెంట్ డాక్టర్ ప్రమీల దేవి, డాక్టర్ పార్థసారధి రెడ్డి, డాక్టర్ ఆశాలత, డాక్టర్ సునీత సుబ్రహ్మణ్యం, డాక్టర్ రామ తదుతరులు పాల్గొన్నారు.

## అక్కుర్తి సర్పంచ్‌కి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలం లోని అక్కుర్తి పంచాయతీ సర్పంచ్, వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైఎస్సార్సీపీ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు మల్లం కృష్ణయ్యను శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధు సూదన్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. కృష్ణయ్యకు గత కొద్దిరోజుల క్రితం ఆరోగ్యం సరిగా లేనందున చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న బియ్యపు మధుసూదన్ రెడ్డి అక్కుర్తి గ్రామం లోని కృష్ణయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తాటిపర్తి శంకర్ రెడ్డి, అక్కుర్తి ఎంపీటీసీ ప్రభాకర్, ఉడమలపాడు సర్పంచ్ మనోహర్, మంగళపురి సర్పంచ్ రవి శేఖర్ బాబు, తాటిపర్తి భాను ప్రకాష్ రెడ్డి, చలపతి, రవి, గంగారామయ్య, శివ, శ్యామ్, రమేష్, సుబ్బయ్య, బాలసుబ్రమణ్యం, ప్రభాకర్, పట్టాభి, మురుగయ్య, వీరయ్య, పోలయ్య, హేమంత్, కమ్మ కొత్తూరు ప్రకాష్ నాయుడు, రాజీవ్ గాంధీ, నాగరాజు దేవి పాల్గొన్నారు.



## రైతులను ఆదుకోవడంలో
# కూటమి ప్రభుత్వం విఫలం : మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక

**-యూరియా కొరతతో విలవిలాడుతున్న రైతులు**
**-రైతులకు అవసరమైన యూరియాను వెంటనే సరఫరా చేయాలి**
**-వైసీపీ పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్**



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** కూటమి ప్రభు త్వం రైతులను ఆదుకోవడంలో విఫలమైందని కూటమి ప్రభుత్వం అన్నదాతకు కన్నీళ్లు మిగులుస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, ఒట్టూరు కిషోర్‌యాదవ్‌లు విమర్శించారు. నాయుడుపేటలోని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య క్యాంపు కార్యాలయంలో ఈ నెల 9వ తేదీన సూళ్లూరుపేట ఆర్డీఓ కార్యాలయం వద్ద జరిగే నిరసన ర్యాలీకి సంబంధించి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ హయాంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకునేలా జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టారని, ఆర్‌బీకేలను ఏర్పాటు చేసి రైతుల ముంగిటకే ఎరువులు, విత్తనాలు, పురుగుమందులను అందజేశారన్నారు. కూటమిపాలనలో నిర్వీర్యమైన ఆర్‌బికె వ్యవస్థకూటమి పాలనలో ఆర్‌బికె వ్యవస్థ నిర్వీర్యమైన దని మాజీ మంత్రి నాగార్జున తెలిపారు. రైతుల వద్దకే నేరెఉగా ప్రభుత్వ సేవలలు అందిస్తున్న గొప్ప వ్యవస్థ ఆర్‌బికెను చంద్రబాబు ప్రభుత్వం ఆచూకీ లేకుండా చేసిందన్నారు. రైతు సమస్యలు పట్టించుకోకపోతే పోరుబాట తప్పదని నాగార్జున హెచ్చరించారు. యూరియా కృత్రిమ కొరతను సృష్టించి రైతులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని విమర్శలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో 9వ తేదీన రైతులకు అండగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సారథ్యంలో సూళ్లూరుపేట ఆర్డీఓ కార్యాలయం వద్ద రైతులతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన ర్యాలీలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ డైరెక్టర్ కట్టా భవాని శంకర్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్లు దారా రవి,కావేరి పాకం అశోక్ కుమార్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ షబ్బీర్,వైసీపీ క్రిస్టియన్ మైనారిటీ జిల్లా కార్యదర్శి భావన్ అనుదీప్,వైసిపి పట్టణ ప్రధాన కార్యదర్శి పేర్నాటి రాహుల్,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య,వైసిపి నాయకులు ఎం.ముత్యాల రెడ్డి, సుబ్బారెడ్డి,నిడిగింటి చిట్టిబాబు, దేవత గోపి,పలువురు నాయకులు పాల్గొన్నారు.



## మిద్ది తోటల పెంపకంపై శిక్షణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** మిద్దిపైన తోటల పెంపకం వలన అనేక ప్రయోజనాలు ఉంటాయని డాక్టర్ హేమంత్ కుమార్ రిటైర్డ్ ప్రొఫెసర్ కీర్తి వెంకయ్య అన్నారు. రైల్వే కాలనీలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మిద్దె తోటల పెంపకంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు శాస్త్రవేత్తలు విచ్చేసి ప్రజలు వారి వారి మిద్దెల పైన సేంద్రియ పద్ధతిలో కూరగాయలు ఆకుకూరలు పండించుకోవడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు లాభాలు వివరించారు. ఈ కార్యక్రమంలో గిరిధర్ కృష్ణ బాలకృష్ణారెడ్డి గుండాల గోపీనాథ్ పలువురు నగరవాసులు మహిళలు పాల్గొన్నారు.

## క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** క్రీడలలో ఏపీ నుంచి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించాలని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు అన్నారు. రోల్ బాల్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ కార్యదర్శులు, కోచ్‌లు శుక్రవారం శాప్ చైర్మన్ ను మర్యాదపూర్వం కలిశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర క్రీడల అభివృద్ధికి శాప్ తీసుకుంటున్న చర్యలను ప్రశంసిస్తూ, రాబోయే పోటీలలో రాష్ట్ర క్రీడాకారులు మరింత ప్రతిభను చాటాలని ఆశాభవం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులు ఎదగడానికి శాప్ అన్ని విధాలుగా అండగా నిలుస్తుంది. రోల్ బాల్ వంటి అభివృద్ధి చెందుతున్న క్రీడల్లో చిన్న వయసులోనే ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, రాబోయే దశల్లో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో రోల్ బాల్ కు కావలసిన వసతులు కల్పించేందుకు కుచేస్తామని తెలిపారు. ఈనెల 6 నుంచి 7 తేదీలలో తమిళనాడు నామక్కల్‌లో జరగనున్న అండర్-11 సౌత్ ఇండియా రోల్ బాల్ టోర్నమెంట్‌లో పాల్గొని టీమ్ క్రీడాకారులను ఆయన అభినందించి జెర్సీలను బహూకరించారు. క్రీడాకారులు రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాలని ఆకాంక్షిస్తూ, విజయవంతంగా ఆడాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ డి ఓ.శశిధర్. షాప్ కోచ్ ప్రేమ్ నాథ్, కావ్యశ్రీ, నితిన్, ఇమ్రాన్, అనిల్ పాల్గొన్నారు.

## అంబెడ్కర్ భవన నిర్మాణానికి సహకరించండి

**సూళ్లూరుపేట : మేజర్, న్యూస్ :** సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని రెవిన్యూ డివిజన్ కార్యాలయం ప్రక్కన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భావ్నానికి స్థలం కేటా ఇంచారనే కాని భవన నిర్మాణ పనులకు నిధులు కేటా ఇంచలేదని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే విజయశ్రీకి, మున్సిపల్ కమీషనర్ కి పలుమార్లు భావన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని విన్నవించుకోవడం జరిగిందని కాని వారి వద్ద నుంచి సరైన స్పందన లభించలేదని మాల మహానాడు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవల దాసు పత్రిక ప్రకటన్ లో శుక్రవారం పేర్కొన్నారు. అంతే కాకుండా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబెడ్కర్ పుణ్యమా అంటూ రిజర్వేషన్ పుణ్యామా అంటూ ఈ నాడు రాజకీయం లో ఎమ్మెల్యేలుగా , మంత్రులుగా కొనసాగుతున్నారని అన్నారు, అంబేడ్కన భమానికి మంజూరు చేసిన స్థలం మురికి కూపం లా ఉందని అన్నారు. ఇకనైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు, చొరవ తీసుకొని భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



## భక్తిశ్రద్ధలతో మీలాదున్నబి వేడుకలు

**పెనుమూరు మేజర్‌న్యూస్:** ముస్లింల లకు అతి పవిత్రమైన మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్క రించుకొని మీలాదున్నబి సందర్భంగా స్థానిక పెనుమూరులోని నూరానీ మస్జిద్ లో శుక్రవారం రాత్రి సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మజ్జిద్ లో ప్రత్యేక ప్రార్థనలను చేపట్టారు. అందరం మత గురువు మాట్లాడుతూ భూమి మీదికి దేవుడు పంపించిన చివరి ప్రవక్త మహమ్మద్ ప్రవక్త అన్నారు. ఖురాన్ భూమి మీదికి వచ్చిన తర్వాత సర్వ మానవాళికి దేవుడు చూపిన మార్గాన్ని ప్రజలకు బోధించింది మహమ్మద్ ప్రవక్త అన్నారు. ఇస్లాం ధర్మంలో ప్రజలు అనుసరించాల్సిన విధివిధానాలను పాటిస్తూ..సన్మార్గంలో నడిచినప్పుడే స్వర్గ ప్రాప్తి లభిస్తుంది అన్నారు. నమాజ్, రోజా,జకాత్, హజ్ వంటివి కచ్చితంగా పాటిస్తూ దైవ మార్గాన్ని ఎంచుకోవాలి అని ఆయన సూచించారు. అదేవిధంగా స్థానిక మస్జిదే నూరానీ లో జరిగిన మీలా దున్నభి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



## చిల్లకూరు పిఏసియస్ చైర్మన్ గా కెవి బాధ్యతలు

- నాడు రైతు విభాగం ఉపాధ్యక్షులు నేడు పిఏసిఎస్ చైర్మన్
- రాజకీయ రంగంలో అంచెలంచలుగా ఎదుగుతున్నవైనం
- పార్టీని నమ్ముకున్న వారికీ ఇదే నిదర్శనం
- ఊపిరి ఉన్నంత వరకు టీడీపీలోనే ఉంటా
- పార్టీ కోసం కష్టపడిన దానికి దక్కిన ఫలితం



**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గా మండలంలోని రావులపాడు గ్రామానికి చెందిన కొచర్ల వెంకట రమణ నాయుడు అలియాస్ కేవి నాయుడు శుక్రవారం చిల్లకూరు పిఏసియస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ జెండాను మోసి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి మండలంలో అందరి దగ్గర ఒక మంచి పేరును సంపాదించుకున్న రావులపాడు గ్రామానికి కొచర్ల వెంకట రమణనాయుడు ని పార్టీ అధిష్టానం చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గా పదవిని కట్టుబెట్టింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షం లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, కేసులు పెట్టినా లెక్క చేయకుండా పోరాటంచేసి నియోజకవర్గం రైతు విభాగం ఉపాధ్యక్షులు గా పదవి పొంది ప్రతి పక్షం లో రైతులు కి అండగా నిలబడి రైతు సమస్యలు మీద పోరాటం చేసి వారికి అండగా నిలబడ్డారు. 2021లో ఇదేంకర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం తో మొదలెట్టి, ప్రజా గళం, యువగళం,బాబు షూరిటీ భవిష్యత్ కి గ్యారెంటీ,సూపర్ సిక్స్ లాంటి కార్యక్రమాలు లో పాల్గొని ప్రజల్లో ఉత్తేజం తీసుకురావడం జరిగింది. 2023 సెప్టెంబర్ 9 న నారా చంద్రబాబు అరెస్ట్ తో న్యాయం గెలవాలి అని ధర్నా లు చేశారు. 2024 లో అధిష్టానం మేరకు -బాబుని మళ్ళీ రప్పిద్దాం-. అనే కార్యక్రమం ద్వారా మండలం లొని 24 పంచాయతీ లులో తిరిగి తన స్వంత నిధులు తో కార్యక్రమం విజయవంతం చేశారు. 2024 ఎలక్షన్ లో తన గ్రామము రావులపాడు బూత్ నెంబర్ 133 లో వైస్సార్సీపీ రౌడీఇజం ఎదుర్కొని 89 ఓట్లు అధిక్యం తో మన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ గారి విజయానికి దోహద పడ్డారు. ఇలా నిత్యం పార్టీ కోసం కష్ట పడ్డ కేవి నాయుడు కి పార్టీ గౌరవించి పిఏసిఎస్ చైర్ పర్సన్ గా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో పార్టీ కోసం మరెంత ఉత్సాహం తో పనిచేస్తామన్నారు. మండలంలో ఉన్న రైతులందరికి ఎనలేని సేవలు,విరివిగా ఋణాలు అందిస్తామన్నారు. తనకు పదవిని కట్టుబెట్టిన పార్టీ అధిష్టానం కు,సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా.నెలవల విజయ్ శ్రీ కి, నియోజకవర్గ బాధ్యులు నెలవల సుబ్రహ్మణ్యం కు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య,చిల్లకూరు పిఏసియస్ సభ్యులు ఏంపల్లి వెంకటేశ్వర్లు,నాయకులు మదన్ మోహన్ నాయుడు,నర్రావుల లోకేష్ నాయుడు,దువ్వూరు రాకేష్ రెడ్డి, పాలచురు నరేంద్ర యాదవ్, ఉదయ్ నాయుడు తదితరులు ఉన్నారు.

## మేయర్ డాక్టర్ శిరీషకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** తిరుపతి నగరపాలక మేయర్ డాక్టర్ శిరీషకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు, ఏంపి, మాజీ ఎమ్మెల్యేలు. మేయర్ జన్మదిన సందర్భంగా తిరుపతి నగరపాలక సంస్థ తొలి మేయర్ డాక్టర్ శిరీష జన్మదిన వేడుకలు శుక్రవారం ఉదయం తన ఛాంబర్ లో ఘనంగా నిర్వహించారు. నగరపాలక సంస్థ ఉప కమిషనర్ అమరయ్య వివిధ శాఖల ఉద్యోగులు మేయర్ ని కలసి పుష్ప గుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరము మేయర్ వద్ద కేక్ కటింగ్ నిర్వహించారు. తొలి మేయర్ జన్మదిన సందర్భంగా ప్రముఖులు, వైద్యులు, కార్పొరేటర్లు తదితరులు మేయర్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. దొడ్డ రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అలిపిరి సమీపంలో ఉన్న పద్మావతి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే రైల్వే స్టేషన్ వద్ద ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు సుమారు రెండు వేల మందికి అన్నదానం చేశారు. పెద్ద కాపు వీధిలో అన్నదానం నిర్వహించారు. వైష్ణవి హాస్పిటల్ వద్ద డాక్టర్స్, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం తిమ్మనాయుడు పాలెం వద్ద యువత భారీ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు, మేయర్ కు ఘనస్వాగతం పలికారు అనంతరం కేక్ కటింగ్ చేసినారు. అనంతరం శెట్టిపల్లి గ్రామస్తులు పిలుపుమేరకు మేయర్ కు స్వాగతం పలికి ఘనంగా కేక్ కటింగ్ నిర్వహించారు. వివిధ ఆలయాల అర్చకులు మేయర్ ను కలిసి ఆశీర్వదించారు. మేయర్ ను కలిసిన వారిలో తిరుపతి నగరపాలక సంస్థ అధికారులు,కార్పొరేటర్లు, డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.







## రైతుల సంక్షేమానికి నూతన అధ్యక్షులు కృషి చేయాలి :ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

**ఓజిలి, మేజర్‌న్యూస్:** నూతనంగా ఎన్నికైన సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్లు రైతుల సంక్షేమానికి కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కోరారు. మండలంలోని, కురుగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ నూతన అధ్యక్షులుగా దార అంకయ్య ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం అట్టహాసంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ శ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంలు ముఖ్య అతిథిగా విచ్చేసి, నూతన అధ్యక్షులు దార అంకయ్యచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే సమక్షంలో సొసైటీ డైరెక్టర్లుగా అలిమిలి మల్లికార్జున రెడ్డి, రవీంద్ర రాజులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ,నూతనఅధ్యక్షుఎత్తున పాల్గొన్నారు. డైరెక్టర్ల బృందం రైతుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేయాలని ఆకాంక్షించారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య యూరియా కొరత ఉందని మాట్లాడు తున్నారని ఈ ప్రాంతంలో అక్టోబర్ నవంబర్ మాసాల నుంచి ఎరువులు వాడకం ఉంటుందని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, ఓజిలి మండల అధ్యక్షులు విజయ్‌కుమార్‌నాయుడు, సంచి కిష్టయ్య, అశోక్ రెడ్డి, పార్థు సారధి, గోపాల్‌రెడ్డి, ధనంజయ రెడ్డి, కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, గంగాప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## వాకాడు డిపోలో ఎస్‌డబ్ల్యూఎఫ్ మహాసభ

**వాకాడు,మేజర్‌న్యూస్:** ఏపీఎస్ ఆర్టీసీ వాకాడు డిపో వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో 11వ మహాసభ జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా డిపో గౌరవాధ్యక్షులు గణపతి కిషోర్ నాయుడు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా గౌరవాధ్యక్షులు మల్లికార్జున, చిట్టమూరు సోసైటీ చైర్మన్ కస్తూరయ్య, తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి చంద్రయ్య ముఖ్య అతిథులుగా హాజరైనారు. నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. డిపో అధ్యక్షులుగా జి సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా షేక్ వజీర్ భాష సహాయ కార్యదర్శిగా డి బలరామయ్య కెవి సుబ్బయ్య ఉపాధ్యక్షులుగా బి.రవి ,ఆర్ ఎస్ వాసులు ఎన్నికైనారు. కిషోర్‌నాయుడు మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి ఉండాలని డిపో అభివృద్ధికి కృషి చేయాలని మహిళల ఫ్రీ టికెట్ల విషయంలో లోటుపాట్లు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకొని ముందుకెళ్లాలని సూచించారు. త్వరలో మన డిపో కి మంచి రోజులు రానున్నాయని ఎలక్ట్రికల్ బస్సులు వచ్చిన వెంటనే ఎమ్మెల్యే సహకారంతో మన డిపోకు కూడా మరికొన్ని బస్సులు తెప్పించే ఏర్పాటు చేయిస్తామని చెప్పారు. ఇతర యూనియన్లకు చెందిన సుమారు పదిమంది ఉద్యోగులు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్‌లో చేరారు.



## శ్రీకాళహస్తి రిపబ్లిక్ క్లబ్‌లో సాంగ్స్ కాంపిటీషన్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం రోటరీ క్లబ్‌లో యూత్ యాక్టివిటీస్ లో భాగంగా శుక్రవారం రంగోలి, సాంగ్స్ కాంపిటేషన్ నీ యూత్ ఆక్టివిటీస్ డైరెక్టర్ కె. కృష్ణకుమార్, ప్రెసిడెంట్ పసుపులేటి. పార్థసారథి, సెక్రటరీ పి. సుధాకర్, రోటరీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రంగోలి కాంపిటేషన్ నందు గెలుపొందిన ఫస్ట్, సెకండ్, కన్సలేషన్, వారి పేర్లు జే.నందిని, అలేఖ్య, వి హాసిని. మరియు సీనియర్స్ ఎన్ శ్రావ్యా, జె గ్రీష్మ, యు అనూష, జయశ్రీ పాల్గొన్నారు.



## రోడ్డుపై గుంతలు పూడ్చిన యువకులకు అభినందనలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** నిత్యం రోడ్డుపై నడుస్తున్న వేలాది వాహనాలకు ఇబ్బందులు కలుగజేస్తున్న గుంతలను కొంతమంది యువకులు స్వచ్ఛందంగా పూడ్చివేయడం పట్ల ఆ యువకులను పలువురు అభినందించారు. వెదురుకుప్పం మండలం చవటగుంట జూనియర్ కళాశాల ఎదుట రోడ్డుపై గుంతలు ఏర్పడి బాటసారులకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తుండేవి. రోడ్డుపై నిత్యం వేలాది వాహనాలు నడుస్తుండేవి. గుంతల కారణంగా ప్రమాదాలు సైతం జరుగుతుండేవి. వీటన్నిటినీ గమనించిన జీడి నెల్లూరు నియోజకవర్గ వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ కోలార్ ప్రకాష్ తన మిత్రబృందంతో శుక్రవారం శ్రమదానంతో రోడ్డుపై పడి ఉన్న గుంతలను తాత్కాలికంగా పూడ్చివేశారు. వీరి శ్రమను పలువురు అభినందించారు. కార్యక్రమంలో యనమల దిలీప్, నవీన్, సురేష్, తిరుమల పాల్గొన్నారు.



## సీతారామ పేటలో వినాయక లడ్డు వేలం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం సీతారామ పేట గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా లడ్డు వేలం పాట జరిగింది. రూ 56000 లకు సీతారామ పేట సర్పంచ్ చేమూరు నిర్మల హెచ్చు పాటకు దక్కించుకున్నారు. లడ్డు ఊరేగింపు జరిగింది. వినాయక నిమజ్జన కార్యక్రమంలో గ్రామస్తులు విశేష సంఖ్యలో పాల్గొని గణపతి బప్పా మోరియా అంటూ సంబరాలు జరుపుకున్నారు.



## రైతులకు యూరియా పంపిణీ

**శాంతిపురం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రాళ్ళబూదుగూరు పంచాయతీలో రైతులకు శుక్రవారం స్థానిక నాయకులు యూరియాను పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ రైతులు యూరియా కోసం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వానికి తెలిపి రాష్ట్రంలో రైతులందరికీ అవసరం మేర యూరియా అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి తెలిపారన్నారు. రైతులు ఎవరు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వం యూరియా పంపిణీ కొరకు చర్యలు చేపడుతుందని రైతులందరికీ అవసరమైన ఎరువులు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాళ్ళబూదుగూరు కో క్లస్టర్ ఇంచార్జ్ ఎస్ ఏ వాజిత్, యూనిట్ ఇంచార్జ్ ఆర్ ఎస్ మని, రెస్కో డైరెక్టర్ బసవరాజు, వార్డు సభ్యులు రామప్ప, గోపినాథ్ పలువురు నాయకులు అగ్రికల్చర్ అసిస్టెంట్ జయప్రకాష్, రైతులు పాల్గొన్నారు.



## ఎరువుల సరఫరాలో లోపాలు జరిగినట్లు గుర్తిస్తే ఏ ఒక్కరినీ వదిలేది లేదు

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఎరువుల నిల్వలు తక్కువగా ఉన్న సొసైటీలకు వెంటనే యుద్ధప్రాతిపదికన ఎరువులు సరఫరా చేయాలనీ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రకటనలోని సారాంశం కింద విధంగా ఉన్నది. జిల్లాలో రైతులకు ఎరువుల పంపిణీలో వ్యవసాయాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మండల పరిధిలో ప్రస్తుత ఎరువుల నిల్వలు, రానున్న వారానికి అవసరమైన ఎరువుల వివరాలను మండల వ్యవసాయాధికారి నివేదికల సిద్ధం చేయాలి కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో ఎరువులు పారదర్శకంగా ప్రణాళికాబద్ధంగా సరఫరా జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎరువుల సరఫరాలో జిల్లాలో ఎక్కడైనా అధిక మోతాదులో పంపిణీ చేసిన సంఘటనలను గుర్తిస్తే వెంటనే వాటిపై పూర్తిస్థాయి విచారణ చేసి నివేదిక సమర్పించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రైవేట్ డీలర్ల వద్ద పెద్దమొత్తంలో యూరియా నిల్వలు లేకుండా ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఎరువుల సరఫరాలో ఎక్కడైనా లోపాలు జరిగినట్లు గుర్తిస్తే ఏ ఒక్కరినీ వదిలేది లేదని, వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. డీలర్ల వద్ద ఎరువుల రైతులందరికీ వారికి అవసరమైన ఎరువులు అందించేలా చర్యలు తీసుకోవాలని, మోతాదుకు మించిన ఎరువులు రైతులు వినియోగించకుండా, ఎరువుల అధిక వినియోగం వలన కలిగే అనర్థాలను రైతులకు తెలియజేయాలన్నారు. జిల్లాలో అవసరమైన ఎరువులు నిల్వలు ఉన్నాయని, ఎటువంటి ఆందోళన చెందవద్దని రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ఎరువులు పంపిణీలో ఎటువంటి సమస్యలు లేకుండా మార్క్ ఫెడ్ శాఖతో సమన్వయం చేసుకుని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ పర్యవేక్షణ చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. కల్తీ ఎరువుల బారిన రైతులు పడకుండా గుర్తింపు పొందిన దుకాణాలలో మాత్రమే కొనుగోలు చేసి బిల్లులను తప్పనిసరిగా అడిగి తీసుకోవాలని రైతులకు తెలియజేయాలన్నారు.

## ఘనంగా గణపతి నిమజ్జన ఉత్సవం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని రాజగోపాల్‌పురం మూడో వీధిలో భక్తులు భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద, ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు వేలంపాటను ఘనంగా నిర్వహించారు. ఈ వేలంలో పాల్గొన్న భక్తులు టీవీఆర్ అనే భక్తుడు రూ.1.30 లక్షలకు లడ్డూను సొంతం చేసుకుని తన భక్తిని చాటుకున్నారు. వినాయకుడికి అలంకరించిన నగదు మాలను దీపు శంకర్ అనే భక్తుడు రూ.65 వేలకు దక్కించుకున్నారు. స్వామివారి వెండి నాణెంను దర్శి మాదేశ్ అనే భక్తుడు రూ.90 వేలకు సొంతం చేసుకున్నారు. ఈ వేలంపాట కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, పలువురు భక్తులు పాల్గొని వేడుకను వైభవంగా జరిపించారు. వేలంపాట అనంతరం, విశాలమైన ఊరేగింపుతో భక్తి శ్రద్ధలతో గణనాథుడి విగ్రహాన్ని ఊరేగించి, నిమజ్జనం కోసం తరలించారు. డప్పు చప్పుళ్ళు, మంగళ వాయిద్యాల నడుమ, భక్తుల జయజయ ధ్వానాలతో ఊరేగింపు అత్యంత వైభవంగా సాగింది. వివిధ వర్ణాలతో అలంకరించబడిన వాహనంపై గణపతి విగ్రహం ప్రతిష్టించబడి ఉంది. ఊరేగింపులో పాల్గొన్న భక్తులు భక్తిపారవశ్యంతో స్వామివారి నామస్మరణ చేస్తూ నిమజ్జన కార్యక్రమానికి తరలివెళ్లారు.





## ఎమ్మెల్యేను సన్మానించిన టీడీపీ నాయకులు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నియోజకవర్గ రైతు అధ్యక్షులుగా కాశీనాథ్, చిత్తూరు క్రిస్టియన్ ప్రధాన కార్యదర్శిగా సత్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కంద స్వామి. గోవిందరాజులు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌ను జీజెఎం చారిటబుల్ ట్రస్ట్ అధినేత చెన్నకేశవులను ఘనంగా శాలువ కప్పి, పూలమాల వేసి సన్మానం చేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ అధ్యక్షులు మేసాక్, చిత్తూరు మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రఘు. శ్యామ్, చిత్తూరు నియోజకవర్గ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గిరి నాయుడు, వెంకటేష్ నాయుడు, కుమార్, మునిరత్నం, తులసి, కాటమరాజు, లాజర్, ప్రేమ్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే. గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన వారు పార్టీ కొరకు, నిత్యం పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

## రేపు చంద్రగ్రహణం కారణంగా టీటీడీ స్థానిక ఆలయాల మూసివేత

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ 07న చంద్రగ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం నుండి టిటిడి స్థానికాలయాలైన తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతి గోవింద రాజస్వామివారి ఆలయం, శ్రీ కోదండరామస్వామివారి ఆలయం, శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం, అప్పలాయిగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయాల తలుపులు మూసివేస్తారు. సెప్టెంబర్ 07వ తేదీ ఆదివారం రాత్రి 9.50 గం.ల నుండి 08వ తేదీ సోమవారం వేకువ జాము 1.31 గం.ల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. గ్రహణ సమయానికి 6 గంటలు ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీగా వస్తోంది.

**తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం...** తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయాన్ని 07వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 02.15 గం.ల నుండి మూసివేస్తారు. 08వ తేదీ సోమవారం ఉదయం 04.00 గం.లకు ఆలయాన్ని తెరిచి శుద్ధి, పుణ్యవచనం చేస్తారు. ఉదయం 08.00 గం.ల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు.

**శ్రీ గోవిందరాజు స్వామి ఆలయం....** శ్రీ గోవిందరాజ స్వామి ఆలయంలో 07వ తేదీ మధ్యాహ్నం 01.30 గం.ల నుండి 03.00 గం.ల వరకు శుద్ధి, పూలంగి సేవ, శాత్తుమొర తదితర సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 03.30 గం.లకు ఆలయాన్ని మూసివేస్తారు. 08వ తేదీ సోమవారం ఉదయం 04.30 గం.ల నుండి పలు సేవలు అనంతరం ఉదయం 09.30 గం.లకు సర్వదర్శనానికి భక్తులను అనుమతిస్తారు.

**శ్రీనివాస మంగాపురం కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం**

శ్రీనివాస మంగాపురంలోని కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని 07వ తేదీ మధ్యాహ్నం 01.30 గం.ల నుండి 03.00 గం.ల వరకు కైంకర్యాలను ఏకాంతంగా నిర్వహించి 03.30 గం.లకు ఆలయాన్ని మూసివేస్తారు. 08వ తేదీ సోమవారం ఉదయం 04.45 గం.లకు తెరుస్తారు. తదుపరి ఏకాంత సేవల తర్వాత ఉదయం 08.30 గం.లకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు.

**కపిలతీర్థం ఆలయం...** కపిలతీర్థం శ్రీ కపిలేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మధ్యాహ్నం 01.30 గం.ల నుండి సోమవారం ఉదయం 03.00 గం.లకు ఆలయాన్ని మూసివేస్తారు. ఆలయశుద్ధి, సుప్రభాతం, అభిషేకం, అర్చన సేవల తదుపరి ఉదయం 07.00 గం.ల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. అమరావతిలోని ఎస్వీ ఆలయం, నారాయణవనం, కార్వేటినగరం, కడప, ఒంటిమిట్ట తదితర ఆలయాలను ఆదివారం మధ్యాహ్నం 01.50 గం.లకు మూసి వేసి, 08వ తేదీ సోమవారం ఉదయం 03.00 గం.లకు తెరుస్తారు.